


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 2 ఏప్రిల్ 2025 | 13 పేజీలు




## అంజన్న ఆలయంలో
# భక్తుల రద్దీ

సూర్య మల్యాల

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఆలయ పరిసరాలన్నీ భక్తులతో రద్దీ నెలకొంది తెల్లవారు జామున నుంచి భక్తులు స్వామివారిని దర్శనానికి క్యూ లైన్ లో బారులు తీరారు అనంతరం స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేశారు.



## దేశంలోనే
# సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

సూర్య కరీంనగర్ ప్రతినిధి




- సీఎం రేవంత్ రెడ్డి మహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు
- త్వరలో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు
- కరీంనగర్లో తాగునీటికి డోకా లేదు
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- కరీంనగర్లో సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం

2లో



## మందకోడిగా....
# ఎల్ఆర్ఎస్ చెల్లింపులు

### - సర్వర్ డౌన్‌తో ఆలస్యం




సూర్య, హుజురాబాద్

నాన్ లే ఔట్ ప్లాట్లు గాని, రిజిస్ట్రేషన్ చేసుకున్న నిర్మాణం కాకుండా ఉన్న ప్లాట్లను కానీ రెగ్యులేషన్ చేసుకోవడానికి ఉద్దేశించిన ఎల్ఆర్ఎస్ చెల్లింపులు వివిధ కారణాలతో మంద కోడిగా సాగుతున్నాయి. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో 2020లో అప్పటి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ (లే ఔట్ రెగ్యులేటింగ్ స్కీం) అనుమతి ఇవ్వగా ఒక వెయ్యి రూపాయల ఫీజుతో 3993 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజ్ చేసుకోవడానికి గత ఏడాది అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు దరఖాస్తుల పరిశీలనకు గడువు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలతో హుజురాబాద్ లోని మున్సిపల్ పరిధిలో గల 30 వార్డుల్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించడానికి మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకున్నారు.

2లో

# లారీల్లో సామర్థ్యానికి మించిన లోడు...!

- అధిక బరువు మోయలేక పేలుతున్న టైర్లు
- రోడ్డు ప్రమాదాలు జరిగితే....?
- గమ్యం చేరేవరకు ప్రమాదపుటంచు ప్రయాణమే

సూర్య జగిత్యాల ప్రతినిధి

8లో



## యూనివర్సిటీ భూములు
# అమ్ముకుంటున్నారన్నది అబద్ధం

సూర్య రాజన్న సిరిసిల్ల

2లో

- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- సెంట్రల్ యూనివర్సిటీకి 400 ఎకరాలతో సంబంధం లేదు



# దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక మని, ముఖ్యమంత్రి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. రాష్ట్రంలో దారిద్ర రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా తినదగిన బియ్యం సరఫరా చేస్తామని, ఈ పథకం పేదల గుండెల్లో నిలిచే పథకమని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు మంత్రి సన్న బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు తమ ప్రభుత్వం అందిస్తున్నదని, ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో అర్హులైన పేద ప్రజలందరికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. కరీంనగర్ జిల్లాలో 566 రేషన్ షాపుల ద్వారా 2,76,930 రేషన్ కార్డ్ దారులకు, ఎనిమిది లక్షల పదివేల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల ఒక్కొక్కరికి ఆరు కిలో చొప్పున సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో వానాకాలంలో 72 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధాన్యం ఉత్పత్తి అయిందని, దీని



ద్వారా 34 వేల మెట్రిక్ టన్నుల సన్నబియ్యం అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించేందుకు రైతులకు ఎకరానికి బోనస్ 500 రూపాయల చొప్పున అందిస్తున్నదని తెలిపారు. రైతులకు దాదాపు 36 కోట్ల రూపాయలు సన్న రకం వరి ధాన్యానికి బోనస్ కింద అందించామని చెప్పారు. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ సర్కారు ఇలాంటి ఆలోచన చేయక పోవడం శోచనీయ మన్నారు. పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కరీంనగర్లో తాగునీటికి ఎలాంటి డోకా లేదని, కొందరు ప్రజలను కన్ఫ్యూజన్ చేసేందుకు తాగునీటి సమస్య ఉందని రాద్ధాంతం చేస్తున్నారని పేర్కొన్నారు. వారి మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. కరీంనగర్లో జూలై వరకు ఎలాంటి తాగునీటికి ఎలాంటి సమస్య ఉండదని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తినా అధికారులు తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఎల్ఎండి రిజర్వాయర్లో ప్రస్తుతం 5.70 టీఎంసీల నీరు ఉందని, జూలై నెల వరకు కరీంనగర్లో తాగునీటి సమస్యకు ఎలాంటి డోకా లేదని తెలిపారు. మిడ్ మానేర్ రిజర్వాయర్లో ప్రస్తుతం 8.78 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని తెలిపారు. తాగునీటిపరంగా ఎలాంటి ఇబ్బందులు రావని, ఒకవేళ ఎక్కడైనా తలెత్తిన అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటారని మంత్రి భరోసా ఇచ్చారు. సమర్థవంతంగా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. తాగునీటిపై రాజకీయం చేసే వారిని ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకమైం దని ప్రజలంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధనికులు తినే బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనంగా పనిచేస్తుందని తెలిపారు. ఇన్ని రోజులు దొడ్డు బియ్యం అందించిన నేపథ్యంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పేదలకు సన్న రకం బియ్యం అందిస్తున్నదని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక రకాలుగా ఆలోచించి ఈ మహత్తరమైన పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకే సన్న రకం బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు. పేద ప్రజలంతా సన్నరకం బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి పలువురూ లబ్ధిదారులకు సన్నారకం బియాన్ని పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, డీఎస్ఓ నర్సింగరావు, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, అర్బన్ బ్యాంకు అసోసియేటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఆకుల పద్మ ప్రకాష్ నేతి కుంట యాదయ్య, నాయకులు మల్లికార్జున రాజేందర్, ఆకార భాస్కర్ రెడ్డి, మాచర్ల ప్రసాద్, పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూములు అమ్ముకుంటున్నారన్నది అబద్ధం

**- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ - సెంట్రల్ యూనివర్సిటీకి 400 ఎకరాలతో సంబంధం లేదు**

**- ప్రజా ప్రభుత్వాన్ని ఆటంకపరిచేలా బిఆర్ఎస్, బిజెపిల యత్నం - కిషన్ రెడ్డి బిఆర్ఎస్ బినామీ, బండి సంజయ్ కి కాంట్రవర్సీలో డాక్టరేట్**

**- విద్యాసంస్థలను కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వమే.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముకుంటుందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా ఖండించారు.మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయపోరాటం ద్వారా గెలిచిన 400 ఎకరాల భూములకు సెంట్రల్ యూనివర్సిటీకి అసలు సంబంధమే లేదని అన్నారు. ఈ భూములపై 2004 నుండి కోర్టులో కేసు నడుస్తోందని,ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి న్యాయస్థానాల ద్వారా భూములను వెనక్కు తీసుకుందని వివరించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను నమ్మవద్దని విద్యార్థులకు సూచించిన మంత్రి, అవసరమైతే విద్యార్థి నాయకులకు వివరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. డిసెంబర్ 2023న ఏ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన ప్రజా ప్రభుత్వాన్ని అన్ని విధాల ఆటంకపరిచేలా, అస్థిరపరిచేలా బిజెపి,బీఆర్ఎస్ లు కవల పిల్లల్లా కృషి చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ భూములను అన్యాకాంతం కాకుండా రక్షించుకునే ప్రయత్నంలోనే 400 ఎకరాల ప్రభుత్వ భూములను ఆధీనంలోకి తీసుకున్నామన్నారు. ఈ భూముల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని,దీన్ని ప్రతిపక్షాలు



జీర్ణించుకోలేకపోతున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో ఎప్పుడూ ఏదో ఒక కాంట్రవర్సీ క్రియేట్ చేయడంలో బండి సంజయ్ ని మించిన వారు లేరని,కాంట్రవర్సీలో ఆయన పీహెచ్డీ చేశారని ఎద్దేవా చేశారు. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి బినామీ అన్న పొన్నం, ఒక రాజకీయ పార్టీకి బినామీ అధ్యక్షుడిగా ఉండటం రాష్ట్రంలోనే చూస్తున్నామన్నారు.కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ ఒకే గొంతుగా తానా తందానా అంటూ ప్రజలను రెచ్చగొడుతు న్నాయని విమర్శించారు. కెసిఆర్ ప్రతిపాదించిన బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డిని బిజెపి ఇప్పటికీ మార్చుకోలేకపోతుందంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు అడుగడుగున అడ్డుపడుతున్న ప్రతిపక్షాలపై తీవ్రంగా మండిపడ్డ పొన్నం ప్రభాకర్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి ఆదాని అంబానీలకు మేలు చేసిందని ఆరోపించారు. ఎయిర్ ఇండియా , బిఎస్ఎన్ఎల్, ఎయిర్పోర్ట్, పోర్టులు , సింగరేణి గనులు, ఎల్ఐసి, రైల్వే లైన్లను ప్రైవేటు సంస్థలకు అమ్మేశారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థలను నీరుగార్చి ప్రైవేటు యూనివర్సిటీలకు కొమ్ము కాసిందని, మల్లారెడ్డి,పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వారికి యూనివర్సిటీలను ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తోందని,చాకలి ఐలమ్మ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ,స్కిల్స్ యూనివర్సిటీ లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేస్తూ విద్యారంగంలో కొత్త సంస్థలను ప్రోత్సహిస్తుందని అన్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న 400 ఎకరాల భూమిలో జింకలు, నెమళ్ళు చనిపోయుతున్నాయని సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్న మంత్రి,అధికారికంగా అక్కడ ఏ వన్యప్రాణులు చనిపోలేదని స్పష్టం చేశారు.అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డ, పీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుమల స్వరూప, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## మందకోడిగా.... ఎల్ఆర్ఎస్ చెల్లింపులు

**సూర్య, హుజురాబాద్**

30 వార్డులకు గాను 30 మంది వార్డ్ ఆఫీసర్లను నియమించి పనులు వేగంగా జరిగేందుకు ప్రయత్నించిన వివిధ కారణాల వల్ల పూర్తి కాలేదు. కాగా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ మార్చి 31 వరకు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించింది. అధికారులు సైతం ఎల్ఆర్ఎస్ చెల్లించే వారికి ప్రభుత్వం ఇచ్చే రాయితీపై ఫ్లెక్సీలతో ప్రచారం నిర్వహించారు.

**- 1.10 కోట్ల నిధుల జమ....**

హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ రాయితీ ప్రకటించిన మార్చి 31 వరకు లబ్ధిదారులు 1.10 కోట్ల రూపాయలు చెల్లించడంతో ప్రభుత్వ ఖాతాలో నిధులు జమ అయ్యాయి. 3993 దరఖాస్తులకు గాను కేవలం 340 మంది దరఖాస్తు దారులు మాత్రమే రాయితీ గడువులోగా డబ్బులు చెల్లించుకున్నారు. వివిధ కారణాలతో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కొన్ని సాంకేతిక కారణాలతో వారి సమస్య అధికారులు ప్రయత్నించిన ప్పటికి పరిష్కారం కావడం లేదు. సర్వర్ డౌన్ ఉండడం వల్ల డబ్బులు చెల్లించాలి అనుకునే వారు కార్యాలయం వద్దనే వేచి ఉండాల్సి వస్తుంది. హుజురాబాద్ లో ఎక్కువ మంది ఎల్ఆర్ఎస్ కట్టిచ్చే విధంగా కమిషనర్, టిపిఓ లు ప్రయత్నించినప్పటికి సాధ్యం కాలేదు. ప్రభుత్వం అనుకున్న గడువులోగా ఎక్కువ మంది ప్రజలు ఎల్ఆర్ఎస్ చెల్లింపు పట్ల ఆసక్తి కనపరచకపోవడంతో ప్రభుత్వం గడువు నెల రోజులపాటు పెంచనుందని అనధికార వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా హుజురాబాద్ లో ఎల్ఆర్ఎస్ ద్వారా కోటి రూపాయలకు పైగా ప్రభుత్వ ఖాతాలో జమ అయ్యింది.

**అవకాశాన్ని వినియోగించుకోండి...**

**- టిపిఓ అశ్విని గాంధీ....**

ఎల్ఆర్ఎస్ కట్టుకోవడానికి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రాయితీని వినియోగించుకోవాలని, రాయితీ అవకాశం ద్వారా కొంత ఆర్థిక భారం తగ్గుతుందని హుజురాబాద్ మున్సిపల్ టిపిఓ అశ్విని గాంధీ అన్నారు.

## సన్న బియ్యం పంపిణీ తో పేదలకు లబ్ధి

**- వొడితల ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



దేశంలో ఏ ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిం దని, రేషన్ కార్డు లబ్ధిదా రులకు సన్న బియ్యం పంపిణీతో పేదలకు లబ్ధి అని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు.మంగళవారం హుజురాబాద్ మండల కందుగుల గ్రామంలో రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి ందని, గతంలో వరి వేస్తే ఉరి అని చెప్పిన నాయకులు ఆశ్చర్యపడేలా ఇతర దేశాలకు సైతం సన్న బియ్యాన్ని ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ రాష్ట్రం ఎదిగిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా రాష్ట్ర ఖజానా మీద 2,300 కోట్ల అదనపు భారం పడుతున్న పేదల అభ్యున్నతి కోసం ఆలోచించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో పేదవాడి ఆకలి తీర్చడానికి కృషి చేస్తుం దని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17,200 రేషన్ షాపుల్లో ఇలాంటి కార్యక్ర మాన్ని చేస్తున్నామని, రానున్న రోజుల్లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మాన్ని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో యువ రైతు ఆత్మ హత్య

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల గ్రామంలోని ఒగ్గరి ప్రశాంత్ అనే యువ రైతు విద్యుత్ షాక్ తో మరణించినట్లు స్థానిక మాజీ సర్పంచ్ మేచినేని నవీన్ రావు తెలిపారు. వివరాల ప్రకారం మృతుడు పొలం ఎండి పోతుందన్నదని ప్రతి రోజు రోజు ఉదయం 4:30 కు పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లడం అందులో భాగంగానే మోటర్ పెట్టేందుకు వెళ్లి కరెంట్ షాక్ కు గురై మరణించి నట్లు పేర్కొన్నారు. మృతుడు మూడు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని జీవితం గడుపుతున్నట్లు తెలిపారు. మృతునికి 12 సంవత్సరాల లోపు ముగ్గురు పిల్లలు వున్నట్లు తెలిపారు. కరెంటు సరిగా లేకపోవడంతోని ఉదయం, రాత్రి వేళలు పొలాల కాడికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే యువ రైతు చనిపోవడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని, మరణించిన వ్యక్తి కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యువ రైతు మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మాజీ శాసనసభ్యుడు సుంకే రవి శంకర్, స్థానికులు హాస్పిటల్ కి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా ఎస్సై వంశీ కృష్ణ మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# పేదవారి కళ్ళలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**



పేదవారి కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొట్టమొదటి సరిగా నర్సింగాపూర్ గ్రామంలో అమలు చేయ డం జరిగిందన్నారు. ప్రజాపాలన పథకాన్ని కూడా మొట్టమొదలు నర్సింగాపూర్ గ్రామంలో ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మి వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మె పరిస్థితి ఉండేది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులన్నీ చూసి పేద ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుపై దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్నంబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూములేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. అన్ని పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు తీసుకున్న వాటన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాత్రమే ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామ స్వామి, తాజా మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దారం రామచంద్రము, గంగాధర్, బీమరాజు కనక రాజు, మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో బుల్డోజర్ల ప్రభుత్వం నడుస్తోంది...

## - సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికొస్తే రాష్ట్రా వ్యాప్తంగా ఉద్యమిస్తాం
## - అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ కుమార్

**సూర్య గంభీరావుపేట**



తెలంగాణ రాష్ట్రంలో బుల్డోజర్ల ప్రభుత్వం నడుస్తోందని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికొస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారు జామున రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ గంభీరావుపేటలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేస్తున్నారన్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్లను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తున్నారనీ ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దని ఉద్యమాలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల రాజ్యం నడుస్తుందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచింపజేసి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి మేము వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్యమాలు ఉంటాయని కళ్యాణ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులా...

## - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

**సూర్య సిరిసిల్ల టౌన్**




మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవన్ కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్న క్రమంలో హెచ్.సి.యు.భూములను అమ్మేందుకు సిద్ధమైందని దీన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థి నాయకులను పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ ఇతర నాయకులను ముందస్తు అరెస్టు చేయటం సరికాదని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మలారపు ప్రశాంత్ అన్నారు. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటి ఖండిస్తుందనీ అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఇటు వంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని, అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐజిల్లా కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ, సాయి భరత్, నాయకులు రాహుల్, మహేష్ పాల్గొన్నారు.

# పోచమ్మ గర్భగుడికి గ్రిల్స్ గేటు అందజేసిన శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సేవా సంఘం

**సూర్య బోయినపల్లి**



తడగొండ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా అమ్మవారి ఆలయ గర్భగుడికి గ్రిల్స్ గేటు తడగొండ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సేవా సంఘం అందజేశారు. సేవా సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, సేవా సంఘం పాలకవర్గం, మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, మున్నూరు కాపు సేవా సంఘం సభ్యుల కుటుంబాలకు గ్రామ దేవత పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పోచమ్మ తల్లిని కోరుకున్నారు.

# అర్చకుల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

## - ధూప దీప నైవేద్య సంఘం జిల్లా అధ్యక్షుడు రాచర్ల పార్థసారథి శర్మ

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. అర్చకుల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు జిల్లా ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం అధ్యక్షుడు రాచర్ల పార్థసారధి శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరాంకుశం, అర్చకులు రమేష్, కె.వి. ఆర్ వెంకటరమణాచార్యులు, గొంగళ్ల రవికుమార్, చర్లపల్లి సీతారాముల శర్మ, పారునంది ఆంజనేయ శర్మ, తిమ్మాపూర్ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు డివైఎఫ్ఐ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు 400 ఎకరాల భూమి అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ పోరాడుతున్న విద్యార్థి సంఘాలను పోలీసులు ముందస్తు రాత్రి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఎ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఎ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ మాట్లాడారు. సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రభుత్వ భూములను అమ్మడాన్ని ఆపాలని, దీనిని విద్యార్థి సంఘాలు ఖండిస్తున్నాయన్నారు.

# ముదిరాజ్ సంఘం మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడిగా బోండ్ల సత్యం, ఉపాధ్యక్షులుగా పాల నర్సయ్య, నేవూరి చిన్న నర్సయ్య, కార్యదర్శిగా దాసరి అశోక్‌లను ఎన్నుకోవడం జరిగిందని సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గండి నారాయణ, బోయిని చంద్రయ్య, బోయిని రాజు, పండుగు గంగాధర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట పట్టణంలోని విశ్వ బ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఉమామహేశ్వరస్వామి కళ్యాణాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని కళ్యాణా న్ని వేద పండితుల ఆధ్వర్యంలో వేడుకలను కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలు నుండి ఉమామహేశ్వర కళ్యాణం మహోత్సవం నిర్వహిస్తున్నామనిఅన్నారు. కళ్యాణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఉమామహేశ్వర ఉత్సవ విగ్రహాలను గరుడ వాహనంపై గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ నిరుపేదల పాలిట వరం

**- త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తాం**

**- సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకం పేదలకు వరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బుడగజంగాల కాలనీలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని సన్నబియ్యం పంపిణీ నిరుపేదల పాలిట వరమన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత కల్పించినట్లు అవుతుందని అన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో 84 లక్షల కుటుంబాలకు ఉపయోగం కానుండగా, పట్టణంలో 30వేల కుటుంబాలకు, జగిత్యాల నియోజకవర్గంలో 86వేల కార్డులు 2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల బియ్యంతో లబ్ధి చేకూరనుందని తెలిపారు. త్వరలోనే అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందనీ, సన్న వడ్ల కు 500 బోనస్ ఇవ్వడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. జగిత్యాల పట్టణంలో 30 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, సివిల్ సప్లై డిఎం జితేంద్రప్రసాద్, కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ఆడువల జ్యోతిలక్ష్మణ్, గొలి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ మల్లవ్వ తిరుమలయ్య, కూసరి అనిల్, నాయకులు Lg రమేష్, బెజ్జారపు గొపి, దుమాల రాజ్ కుమార్, ఆవారీ గంగాధర్, వడ్నాల శ్రీనివాస్, భాస్కర రావు, అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం...

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఆసక్తి కలిగిన పేద విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సాహిస్తోంది. ఆర్థికంగా ఉన్నవారితో సమానంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థుల విదేశీ ఉన్నత విద్య కలను సాకారం చేసుకోవడానికి వీలుగా సర్కారు అవకాశాలు కల్పిస్తున్నదని తెలంగాణ విద్యార్థుల పోషక సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ విద్యార్థుల సమాచారం కోసం తెలిపారు. విదేశాల్లో విద్యనభ్యసించాలను కునే వారు ఆన్‌లైన్‌లో www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ప్రస్తుతం ఎస్సీ వర్గానికి చెందిన విద్యార్థుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ఇతర విద్యార్థులకు త్వరలో తేదీలు ఖరారు కానున్నాయి. విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరే దేశాలివే మెడిసిన్, ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, వ్యవసాయ, నర్సింగ్, సోషల్ సైన్స్ విభాగాల్లో పి.జీ, పి.హెచ్.డి.కోర్సుల్లో చేరేందుకు అవకాశం ఉంది. అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనెడా, సింగపూర్, జర్మనీ, న్యూజిలాండ్, జపాన్, ఫ్రాన్స్ దేశాల్లో విద్యార్థులు వివిధ కోర్సుల్లో చేరే వీలుంటుంది.

**- ఇవి జత చేయాలి**

పదో తరగతి,ఇంటర్,డిగ్రీ, బి.టెక్.ధ్రువ పత్రాలు పాస్పోర్ట్ వీసాలు జత చేయాలి. యూనివర్సిటీ అనుమతి పొందిన ఎఫ్ 1 కాపీ, జీ.ఆర్.ఈ. జీ.మాట్, టోఫెల్, ఐ.ఈ.ఎల్.టి.ఎస్.బ్యాంకు ఖాతా వంటివి జత చేసి సమర్పించాల్సి ఉంటుందని హరి ఆశోక్ కుమార్ విద్యార్థుల సమాచారం కోసం వివరించారు.

## అనాధ పిల్లలకు పది వేల రూపాయల సాయం అందించిన సూరజ్ శివ శంకర్

**సూర్య జగిత్యాల**





ఇటీవల అనారోగ్యంతో రెండు కుటుంబాలలో తల్లిదండ్రులు ఇద్దరు చనిపోయి వారి ఇద్దరు పిల్లలు అనాధలు అయ్యారు. సమాచారం తెలుసుకున్న జగిత్యాల జిల్లా కేంద్రంకు చెందిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్ జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి వెళ్లి ఇల్లు లేని అలవాల గంగాధర్ సరోజ దంపతుల పిల్లల చదువు కోసం సూరజ్ శివశంకర్ తన తల్లిదండ్రు లు సిరికొండ పెద్ద గంగారం, జన్మనిచ్చిన తండ్రి నడిపి గంగారం భీమమ్మ రాజమ్మల జ్ఞాపకార్థం 5000 రూపాయలు అనాధలైన పిల్లలు దీప్తి సుశీలలకు అందించారు. అనంతరం ఇబ్రహీంపట్నం మండల్ వర్షకొండ గ్రామానికి చెందిన మండే చిన్న ముత్తయ్య ఇటీవల మృతి చెందాడు ఇతనికి అనారోగ్యంగా ఉన్న భార్య లక్ష్మి ముగ్గురు పిల్లలు కూతురు ఇద్దరు కవలలు అనాధలయ్యారు. సూరజ్ శివశంకర్ అనాధలైన పిల్లలకు 5000 రూపాయలు అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆప్తులు కుటుంబ సభ్యులు గంగ నరసయ్య, లక్ష్మి, గంగు, ఏదన్న, ఎనుగంటి ప్రసాద్, దుబ్బ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు. నిరుపేద అనాధ పిల్లలకు తన వంతు ఆర్థిక సాయం అందించిన శివశంకర్‌ను పలువురు అభినందించారు.

## ఘనంగా అడ్లూరి జన్మదిన వేడుకలు

**సూర్య పెగడపల్లి**



మండల కేంద్రంలో ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మణ్ కుమార్ పేరిట అర్చనలు ప్రత్యేక పూజలు చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో విరజిల్లుతూ, మంత్రివర్గంలో చోటు దక్కాలని నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరుకుంటూ దేవుని ప్రార్థించారు. అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి, పండ్లు స్వీట్ పంపించేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఓరు గల శ్రీనివాస్, నాయకులు చాట్ల విజయభాస్కర్, బండారి శ్రీనివాస్, సంది మల్లారెడ్డి పురుషోత్తం, అనిల్ గౌడ్, అధికార ప్రతినిధి పూసల తిరుపతి, కడారి తిరుపతి, తోట మల్లేశం, మద్దెల సుధీర్, కోలాపూర్ చంద్రశేఖర్, అమిరి శెట్టి లక్ష్మీనారాయణ, శ్రీరామ్ అంజయ్య, పటేల్ సత్యనారాయణ రెడ్డి, అజ్మీర అంజి నాయక్, ఇస్లావత్ రవి నాయక్, మందపల్లి అంజయ్య, మారం కొమురయ్య, కాసవిని కుమార్ మోదుంపల్లి ఎర్ర అంజయ్య, లక్ష్మణ్, చెట్ల కిషన్ కుంచె రాజేందర్, చాట్లా ప్రశాంత్, వడ్లూరి ప్రవీణ్ కుమార్, లింగంపల్లి మహేష్, నరేందర్, పెద్ద సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రామాలయానికి విరాళం

**సూర్య పెగడపల్లి**



మండలంలోని ఐతిపెల్లి గ్రామంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఆలయానికి మంగళవారం మండల మాజీ కోఆప్షన్ సభ్యుడైన ఎండి జానీ పాషా, కుమారుడు అజారుద్దీన్ రామ కళ్యాణ ఉత్సవాలకు లైటింగ్ కోసం 5,000/-లు లైటింగ్ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నల్లాల రాజు, చీమల తిరుపతి, దామోదర్ రెడ్డి, మునిందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

**సూర్య సారంగాపూర్**



ప్రభుత్వ ఆసుపత్రి లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని జగిత్యాల జిల్లా మాత శిశు ప్రత్యేక అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతి మంగళవారం ఆశా కార్యకర్తలకు నిర్వహించే సమావేశంలో పాల్గొని విధిగా గర్భిణీ స్త్రీలు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచిం చారు. అలాగే గర్భిణీ స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు గురించి వివరించా లని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించి ఎంసిహెచ్ యాప్‌లో విధిగా వివరాలు నమో దు చేయాలని అన్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారిని డాక్టర్ రాధ రెడ్డి, సిహెచ్ఓ కుద్దూస్, నర్సింగ్ ఆఫీసర్ దామోదర్, సూపర్వైజర్ శ్యామ్, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయ యాత్రపై ప్రచారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోనీ కొత్త వాడ హనుమాన్ దేవాలయం, తహశీల్ చౌరస్తా వద్ద భారత్ సురక్ష సమితి నాయకులు మంగళవారం వీర హనుమాన్ విజయ యాత్రపై ప్రచారం చేశారు. ఏప్రిల్ 7న విశ్వహిందూ పరిషత్, భజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీరాహనుమాన్ విజయ యాత్రకి మాలదారులకి, భక్తులకి కొత్తవాడ హనుమాన్ దేవాలయం తహశీల్ చౌరస్తా వద్ద వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాలు ఇవ్వడం జరిగింది. హిందువులందరు ఈ శోభాయాత్ర లో అధిక సంఖ్యలో విచ్చేసి శోభాయాత్రని విజయవంతంచెయ్యగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, చీట్ల గంగాధర్, సింగం గంగాధర్, నారేందుల శ్రీనివాస్, వేముల పొచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి,బండారి మల్లికార్జున్, చంద కిషన్ రావు, చింతల గంగాధర్, జున్ను సంతోష్, టెంపుల్ మాజీ అధ్యక్షుడు బండారి రాజీ రెడ్డి, రామచంద్రం, నర్సయ్య, చుక్క అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ పల్లె దావఖాన తనిఖీ చేసిన అధికారులు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పల్లె దావఖానను జిల్లా మాతా శిశు సంరక్షణాధికారి డా. జైపాల్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ల్యాబ్, ఫార్మసీల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటారు. వారి వెంట మెడికల్ ఆఫీసర్ డా. రాధ రెడ్డి, సిహెచ్వో ఖుద్దుస్, సూపర్వైజర్ కిషోర్ తారా తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
బుధవారం 2 ఏప్రిల్ 2025



# ఎమ్మెల్యే బంధువర్గం కోసమే గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం

- ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మిస్తే అనేక ప్రయోజనాలు
- 40ఏండ్లు ఒకే కుటుంబానికి ఓట్లేసి ఆగమైపోతున్నం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



మంథని ఎమ్మెల్యే తన బందువర్గ ప్రయోజనాల కోసమే గోదావరినదిపై రూ.300కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు.మంగళ వారం సాయంత్రం మంథని గోదావరినది తీరంలో బ్రిడ్జి నిర్మాణం జరిగే ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా శివ్వారం నుంచి మంథని గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టను న్నారని తెలిపారు. అయితే గోదావరినదిపై నిర్మించే బ్రిడ్జితో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, కేవలం ఎమ్మెల్యే బంధువర్గం ప్రయో జనాల కోసమే అన్నారు. మంథని గోదావరినది నుంచి కాచిరాజ్ పల్లి వద్దనే రోడ్డు కలుస్తుందని, ఎక్కడా హైవేకు కనెక్ట్ లేదన్నారు. బ్రిడ్జి నిర్మిస్తే శివ్వారం వెళ్లిన ప్రజలకు అక్కడినుంచి చెన్నూర్ వెళ్లాలంటే సుమారు 20కిలో మీటర్ల మేర వెళ్లాల్సి ఉంటుందన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిరిపురం వద్ద గోదావరి నదిపై పెద్ద వంతెన నిర్మించారని, ప్రస్తుతం ఆ వంతెనపై నుంచి రాకపోకలు సాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో మంథని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు జరుగదన్నారు. కేవలం బంధు, మిత్రులు తప్ప ఎలాంటి వ్యాపార లావాదేవీలు అటువైపు లేవన్నారు. వేలాలలో ఉన్న ఎమ్మెల్యే బంధువులతో పాటు మంథని బంధువుల రియల్ ఎస్టేట్ భూముల ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి అన్నారు. అయితే తాము ఈ ప్రాంత ప్రజల అవసరాలను గురించి ఆనాడే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, అనేక ఏండ్ల క్రితం అడవిసోమన్‌పల్లి వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని నిర్మించిన బ్రిడ్జి ప్రస్తుతం శిథిలా వస్థలో ఉందన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో అడవిసోమ న్‌పల్లి బ్రిడ్జి ఉందని, ఆ బ్రిడ్జికి ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అవకాశాలు కల్పిస్తే కనీసం ప్రజల అవసరాలను గుర్తించడం లేదన్నారు. మంథనిలో పుట్టిన వాళ్లు నాయకులు అయితేనే గొప్పగా ఆలోచన చేస్తా రని, అలాంటి వాళ్లకు అవకాశం ఇస్తే ఇప్పటికే మంథని ఆకాశం అంత అభివృద్ధి చెంది ఉండేద న్నారు. ప్రతి సారి ఓట్లు వేసి గెలిపించే మంథని ప్రజల గురించి ఆలోచించి ఉంటే బోయిన్‌పేట, గొల్లగూడెం, కాచిరాజ్‌పల్లి వాసులకు మేలు జరిగేలా రింగ్‌రోడ్డు నిర్మించాలన్నారు. అలాగే ఈ ప్రాంత ప్రజలపై ఎమ్మెల్యేకు చిత్త శుద్ది ఉంటే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టలనే ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో ఎలాంటి ప్రయో జనాలు లేవనే విషయాన్ని గ్రహించాలని, కేవలం ఎమ్మెల్యే బంధువుల భూముల ధరల పెంపుకేనని విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా-1లో 100 శాతం బొగ్గు ఉత్పత్తి

- ఆర్జీ-1ను ఉత్తమ ఏరియా గా నిలిపిన కార్మికులకు అభినందనలు
- ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని**



బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా లో అత్యంత ప్రతిభ కనబరిచిన కార్మికులను, టెక్నీషియన్ లను సింగరేణి ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అభినందించారు. 2024-25 ఆర్థిక సంవత్సరం రామగుండం ఏరియా-1 పరిధిలోని బొగ్గు గనులు 100 శాతం ఉత్పత్తి సాధించడాన్నీ పురస్కరించుకొని మంగళవారం ఇక్కడి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బొగ్గు ఉత్పత్తికి సంబం ధించిన వివరాలను వెల్లడించారు. గత ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 49,64,514 టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 49,64,514 టన్నుల బొగ్గు ఉత్పత్తితో 100 శాతం ఉత్పత్తి సాధి చిందని తెలిపారు. ప్రతి కార్మికుడి కష్టం ఫలితంగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, 2023-24 ఆర్థిక సంవత్సరాని కంటే అదనంగా 4.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని చెప్పారు. బొగ్గు రవాణా విషయానికి వస్తే 1,097 రేక్‌లు రవాణా చేసి గడిచిన ఐదేళ్లలో రికార్డు స్థాయిలో రవాణా చేయడం గొప్ప విషయమని అన్నారు. జిడికె-5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ 16 రోజుల కంటే ముందుగానే నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించడం జరిగిందని, బొగ్గు ఉత్పత్తి, ఓబి వెలికితీతలో రికార్డులను బ్రేక్ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. జిడికె-11ఎ బొగ్గు గనిలోని రెండు కంటిన్యూఎస్ మైనర్ యంత్రాలలో ఒకటి మాత్రమే 104 శాతం ఉత్పత్తి సాధించిందని, రెండవ యంత్రం గని లోపల పరిస్థితుల కారణంగా 74 శాతం మాత్రమే ఉత్పత్తి సాధించిందని, ఎల్.హెచ్.డి యంత్రం కూడా 69 శాతం మాత్రమే ఉత్పత్తి సాధించిందని చెప్పారు. జిడికె-1, 3 బొగ్గు గనుల్లో 57 శాతం, జిడికె-2, 2ఏలో 47 శాతం మాత్రమే బొగ్గు ఉత్పత్తి జరిగిందని జీఎం తెలిపారు. అండర్ గ్రౌండ్ బొగ్గు బావులు ఉత్పత్తిలో వెనుకంజకు కొన్ని సాంకేతిక కార ణాలు ఉన్నాయని, భవిష్యత్తులో వాటిని అధిగ మించి అన్ని గనులు పూర్తిస్థాయిలో నిర్దేశిత లక్ష్యాలను అధిగమించే దిశగా చర్యలు తీసు కోవడం జరుగుతుందని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రామగుండం ఏరియా-1 నిర్దేశించుకున్న 45 లక్షల టన్నుల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఇదే స్ఫూర్తితో సాధించడమే కాకుండా అధిగమించాలని జీఎం లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఇంకా ఈ మీడియా సమావేశం లో ఎస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, డిజియం పర్సనల్ డి.కిరణ్ బాబు, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, వర ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, ఇతర అధికారులు ధనలక్ష్మి బాయి, రాజన్న, వీరారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వేసవికాలం దృష్ట్యా

## కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో వేసవికాలం దృష్ట్యా కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలని ఆర్జీ-2 పర్సనల్ డిజిఎం అనిల్ కుమార్‌కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. అశోక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ మాట్లాడుతూ పెరుగుతున్న ఎండల మూలంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, రోజు రోజుకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వడదెబ్బకు గురి అవుతూ అనారోగ్యాలకు పాలవుతున్నారని, ప్రతి సంవత్సరం మాదిరిగానే వేసవి కాలంలో కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చా లని కోరారు. వివిధ సెక్షన్ల లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ మజ్జిగ ప్యాకెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సిసీడబ్ల్యూయు (ఐఎఫ్టీయూ) రామగుండం రీజియన్ అధ్యక్షురాలు డి.బుచ్చమ్మ, ఎం.రమ, ఆర్.లక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలి

- పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని వీడ నాడి సత్ప్రవర్తనతో మెలగాలని లేనిచో చర్యలు తప్పవని పెద్దపల్లి డిసిపి పి.కరుణాకర్ హెచ్చరించా రు. మంగళవారం పెద్దపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదన్నారు. భూ దందాలు క్రిమినల్ కేసులకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. రౌడీ షీటర్లపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందన్నారు. ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదని తీరు మార్చుకో కపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు లక్ష్మణరావు, మల్లేశం, బసంత్ నగర్ ఎస్సై స్వామి, ధర్మారం ఎస్సై లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## ప్లాంట్ హెడ్‌కు అభినందనలు

**సూర్య పాలకుర్తి**



బసంత నగర్ సిమెంట్ వర్క్స్ ప్లాంట్ హెడ్ మందల శ్రీని వాస్ రెడ్డిని కాంట్రాక్ట్ కార్మిక సంఘం కార్మికులు కలిసి మంగళవారం అభినందించారు. శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా యూనియన్ నాయకులు మాదాసు శ్రీనివాస్ బత్తిని సతీష్ పెరుమాండ్ల రమేష్ తోపాటు ఇతర యూనియన్ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరిం చారు. అంతేకాకుండా వారు కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు కౌశిక హరి తరపున కూడా ప్లాంటెడ్ శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు వ్యక్తం చేశారు.

## పుట్ట నారాయణ వర్ధంతి కరపత్రాల విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్యాల గ్రామానికి చెందిన దివంగత పుట్ట నారా యణ 47వ వర్ధంతి గోదావరిఖని మార్కండేయ కాలనీ గణేష్ నగర్ స్నేహ సాహితి సిద్ధార్థ హైస్కూల్ దగ్గర స్వగృహంలో ఈనెల 5న నిర్వహించనున్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళ వారం వర్ధంతి కరపత్రాలను సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి మాట్లాడుతూ 1978 లో గోదావరిఖనిలో జరిగిన బందు సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 23 ఏళ్ళ సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ బలయ్యాడని అన్నారు. అప్పట్లో మృతుడు నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటామని ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేద న్నారు. నాలుగు దశాబ్దాలుగా మృతుని కుటుంభం సింగరేణి యాజమాన్యం పై న్యాయ పోరాటం చేస్తోందని, నారాయణ కుటుంబంలోకి ఒకరికి ఉద్యో గం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 5న నిర్వహించే వర్ధంతి సభకు ప్రజా సంఘాల నాయకులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో పౌరహ క్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య,పౌరహక్కుల సంఘం నాయ కులు బొంకూరి లక్ష్మణ్,సత్యనారాయణ,పుట్ట రాజన్న,రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊశన్న పల్లి గ్రామానికి చెందిన జునుమాల గట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా స్థానిక నాయకులు, గ్రామస్తులు తలో కొంత పోగు చేసి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు హార్దిక సహా యం అందజేసి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి, నాయకులు బాలే శివప్రసాద్, చీర ఓదెలు, జంగిలి రాజేష్,గొడుగు సతీష్, అనుముల రాజి రెడ్డి, ముస్కు సతీష్, చిలువేరు సదయ్య, ముస్కు చింతకింది కొమురయ్య పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా కులగణనను నిర్వహించాలి

## - కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ చట్టాన్ని ఆమోదించి "షెడ్యూల్ 9"లో చేర్చాలి
## - విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లాధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి
## - ఢిల్లీ "బీసీల పోరు గర్జనకు"తరలివెళ్లిన వి.బ్రా.వి.క.ఐక్య సంఘం నాయకులు

**సూర్య కొత్తపల్లి**

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించే "బీసీల పోరు గర్జన" ధర్నా కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లాధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు, నాయకులు భారీగా ఢిల్లీకి రైల్లో తరలివెళ్లారు.ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే బీసీల సంక్షేమం కోసం కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన మాట ప్రకారం కులగణన నిర్వహించి రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్ల పెంపుపై ముందడుగు వేశారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం



అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన ద్వారా బీసీల జనాభా 56.37 శాతం ఉందని లెక్క తేర్చడం జరిగిందని తెలిపారు.దేశవ్యాప్తంగా దేశ సంపద అన్ని వర్గాల ప్రజలకు అందాలని దృఢ సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర నిర్వహించారని అనాడు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం జరిగిందని ఇలాంటి చారిత్రాత్మక సమయంలో అందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం బీసీల గణన చేపట్టదు, రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలుపదని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదింపచేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఢిల్లీ పోరుగర్జనకు తరలివెళ్లిన వారిలో పాములపర్తి శ్రీనివాస చారి, రవీంద్ర చారి,నాంపల్లి దామోదర చారి,బొంపల్లి లక్ష్మణా చారి,జూపాక అంజయ్య,శ్రీమంతుల శ్రీనివాస్,శ్రీరామోజు రాజ్ కుమార్,గోగులకొండ సత్యనారాయణ, మాయాజుల వెంకటేశ్వర్లు,ఉదారం కనుక చారి,పెనుకుల తిరుపతి,ఇమ్మడోజు స్వరూప, ఇమ్మడోజు సరోజన,జవ్వాజి లక్ష్మీ,బిజ్జ సుజాత, ఉప్పుల సంధ్య,ఇమ్మడోజు జయశ్రీ,శ్రీరామోజు పుష్పలత,అప్పాల సురేష్,నాగసముద్రం సత్యనారాయణ,నాంపల్లి కృష్ణ,దురిశెట్టి మల్లేశం,కనపర్తి కుమారస్వామి,నాంపల్లి బ్రహ్మాచారి,తదితరులు ఉన్నారు.

# గ్రామల్లో పల్లెల్లో పండగల సన్న బియ్యం పంపిణీ

## - సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంతోపాటు రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం గ్రామాల్లో పల్లెల్లో పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మండలంలోని సుందరగిరి,ఇందుర్తి, నవాబుపేట, తదితర గ్రామాల్లో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, చిగురుమామిడి తహసిల్దార్ ముద్దసాని రమేష్లు కొబ్బరికాయలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ధనవంతులు తినే సన్నబియాన్ని పేదవారు తినాలనే మహోన్నత లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు ప్రారంభించిందని తెలిపారు.పేదలకు సన్న



బియ్యం అందించాలనే లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ నాయకులు,పేద ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు సన్నబియ్యాన్ని రేషన్ షాప్ నుండి తీసుకెళ్లి తినాలని పిలుపునిచ్చారు.రేషన్ షాపుల్లో డీలర్లు సమయపాలన పాటిస్తూ రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని, ఎవరికి కూడా దొడ్డు బియ్యం పంపిణీ చేయకూడదని,రేషన్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని తహసిల్దార్ రమేష్ డీలర్లకు సూచించారు.ఈ కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బొడిగె పరశురాములు,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,చింతపుల నరేందర్ పటేల్, ఎనగందుల లక్ష్మణ్,వంగ కనకయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణు,సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్లు శ్రీమూర్తి రమేష్,ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ జీల సంపత్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే సురేష్, మహమ్మద్ బాబు మియా,బండోజు రాజేందర్, పోటు మల్లారెడ్డి,జిల్లెల్ల రమేష్, గందె రాజయ్య, కక్కెర్ల వెంకటేశం గౌడ్,జీల శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రేషన్పై సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

## - మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు సన్నం బియ్యం అందించేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్రం దేనని మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపులలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాలతో చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణంలో స్థానిక నాయకులు ప్రారంభించారు. దీనిలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు వెదురు



గట్టలోని రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా పేదల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని మరొక్కమారు రుజువైందనారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కొత్తూరి మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, ఓల్లాల కృష్ణహరి,గుర్రం రాజేందర్ రెడ్డి,తొడేటి డేవిడ్, మారం శ్రీనివాస్, చిలుక సంజీవ్, మవురాపు రాములు, దుస కైలాషపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయంలో నాగవల్లి దళార్చన పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో హనుమాన్ విగ్రహం వద్ద మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహానికి సింధూరం, చందనం పూసి నూతన వస్త్రాలంకరణ చేశారు. పూజారి సౌమిత్రి కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు



చేశారు. ఈ కార్యక్రమంలో భారీగా భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము

**- బామండ్ల రవీందర్**

**సూర్య గన్నేరువరం**



కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దున్నేవానికి భూమి కావాలని రామోజీ ఫిలిం సిటీని పేద ప్రజలకు పంచాలని నినాదముతో విప్లవ పార్టీలు ఎర్రజెండా నీడలో దున్నేవానికి భూమి దక్కాలని పోరాటం చేస్తున్న క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన విప్లవ పార్టీ నాయకులను కమ్యూనిస్టు పార్టీల అనుబంధ సంఘాల నాయకులందరినీ గ్రామ గ్రామాన పల్లెటూర్లలో ఇండల్లోకెళ్లి తెల్లవారకముందే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్లకు తరలించి గంటల తరబడి కూర్చోబెట్టుకొవడం సరియన పద్ధతి కాదని బామండ్ల రవీందర్ అన్నారు.

## సన్న బియ్యం పంపిణీలో ఆలస్యమెందుకు..?

**- మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



రేషన్ షాప్ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడంలో ఆలస్యమెందుకని తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మంగళవారం నాటి పత్రికా ప్రకటన ద్వారా ప్రశ్నించారు. ప్రతీ నెలా ఏప్రిల్ 1వ తేదీన రేషన్ బియ్యం పంపిణీ యాదావిదిగా జరగాల్సింది.కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామన్నటువంటి సన్న బియ్యం పంపిణీ వ్యవస్థ తిమ్మాపూర్ మండలంలో ఎందుకు ప్రారభించలేదని అన్నారు. రాష్ట్రమంతటా ప్రారంభం అయినటువంటి పథకం కేవలం తిమ్మాపూర్ మండలంలో ప్రారంభించకపోవడం చాలా శోచనీయమని ప్రకటనలో పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే ద్వారా ప్రారభించాలనే ఉద్దేశ్యంతో ఏప్రిల్ 1 ప్రారంభం కావాల్సిన కార్యక్రమాన్ని వాయిదా వేయడం సమజసం కాదని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రజలకు ఉచితంగా ఇస్తున్నటువంటి 5 కిలోల బియ్యం పంపిణీ పథకంలో కేంద్రం వాటానే ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తమదిగా చెప్పుకునేందుకే సన్న బియ్యం పథకాన్ని ముందుకు తీసుకువచ్చిందని ఆరోపించారు. ప్రజలకు సన్న బియ్యం ఇవ్వడం మంచి కార్యక్రమమే అయినప్పటికీ, కేంద్రం వాటాను ప్రజలకు తెలవకుండా చేయడం దుర్మార్గమని అన్నారు.కేంద్ర వాటాల గురించి ప్రజలే తెలుసుకుంటున్నారని తెలిపారు.హంగు ఆర్భాటాల పేరిట పంపిణీ కార్యక్రమాన్ని ఆలస్యం చేయకుండా ప్రతీ గ్రామంలోని రేషన్ షాప్లను వెంటనే ప్రారంభించాలని ప్రకటన ద్వారా డిమాండ్ చేసారు.

## జీకే యూత్ సభ్యుని కుటుంబానికి పరామర్శ

**సూర్య కొత్తపల్లి**

కొత్తపల్లి మండలం బావుపేట గ్రామానికి చెందిన జీకే యూత్ మండల శాఖ అధ్యక్షులు వొల్లాల నాగరాజుగౌడ్ సోదరులు జి.కే యూత్ సభ్యులు



వొల్లాల చందు గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ నేడు వారి ఇంటికి వెళ్లి చందు చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఉదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టసుఖాలలో మీ వెంట నేనుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేష్ గౌడ్, ఏం సి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు,నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ ఎంపీటీసీలు మనోహర్, లక్ష్మణ్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, దూలం ప్రకాష్ గౌడ్,మధుగౌడ్, గాలిపల్లి రవీందర్లు ఉన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండలంతో పాటు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మంగళవారం కాంగ్రెస్ నేతలు రేషన్ షాప్లో సన్న బియ్యం పంపిణీ చేశారు. కొత్తపెల్లి ఏరియా 17 వార్డుతో పాటు గంద్రపల్లి గ్రామంలో చౌక దుకాణంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఉగాది రోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాటిస్తే మాట తప్పదు అందులో భాగంగా జమ్మికుంటలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్,దేశిని కోటి,ఎర్రం సతీష్ రెడ్డి,ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సదానందం శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

### రాములవారి కళ్యాణ తలంబ్రాల బుకింగ్‌లో

# దూసుకుపోతున్న కరీంనగర్ రీజియన్

**- లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు గారు మాట్లాడుతూ భద్రాచలం రాముల వారి కళ్యాణ తలంబ్రాలను కళ్యాణం కన్నా ముందు 6 నెలల నుండి గోటితో ఒలిచిన ప్రత్యేక తలంబ్రాలు అలాగే రెండు ముత్యాలు ప్రత్యేక విశిష్టత, ఇంతటి విశిష్టత ఉన్న కళ్యాణ ముత్యాల తలంబ్రాలను మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలందరూ కూడా శ్రీ భద్రాద్రి సీతారాముల కళ్యాణ ముత్యాల తలంబ్రాలను బుకింగ్ చేసుకుంటున్నందుకు అలాగే కార్గో లాజిస్టిక్స్ సేవలను ఆదరిస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. అలాగే ఇప్పటివరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 6000 రాములోరి కళ్యాణ ముత్యాల తలంబ్రాలు బుకింగ్ అయినవి.



కావున భద్రాచలంలో ఈ సంవత్సరం ఏప్రిల్ 6న జరగబోవు శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని అక్కడకు వెళ్లలేని భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ కార్గో ద్వారా సీతారాముల కళ్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకే పంపించే ఏర్పాటు చేయడం జరిగిందని, కరీంనగర్ రీజియన్ లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు తెలిపారు.ఇందుకుగాను ఒక్కొక్క ప్యాకెట్‌కు 151/- రూపాయలు ఆన్లైన్ లేదా అన్ని బస్టాండ్ కార్గో సెంటర్లు, ఏజెంట్ కౌంటర్ల వద్ద గాని బుక్ చేసుకోవచ్చని అన్నారు.కావున ప్రజలందరూ స్వామివారి కళ్యాణ తలంబ్రాల ద్వారా సీతారామ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఇట్టి తలంబ్రాలు బుకింగ్ కొరకు భక్తులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు కరీంనగర్:91542 98581-RME, కరీంనగర్:9154298561, గోదావరిఖని:91542 98554, హుస్నాబాద్:91 54298673, హుజురాబాద్:9154298559, మంథని:9154298554, జగిత్యాల:7780250 439,కోరుట్ల:9154298572, మెట్పల్లి:91542 98574,సిరిసిల్ల:9154298576,వేములవాడ:9 154298574,నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

# గంగులా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకో...

**- గతంలో మేము త్రాగు నీటికి ధర్నాలు చేసినప్పుడు మీసోయి ఎటుపోయింది**

**- మానేర్ డ్యాంలో జూలై నెల వరకు సరిపోయేంత నీరు ఉంచుతాం**

**- దొడ్డు బియ్యం రీసైకిల్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు సంపాదించిండ్రు**

**- పేద ప్రజలకు సన్నబియ్యం ఇవ్వడాన్ని ప్రతి పక్షాలు జీర్ణించుకుంటలేవు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గతంలో మానేర్ డ్యామ్ డెడ్ స్టోరేజ్‌కు వచ్చినప్పుడు మేము ధర్నాలు చేస్తే మంత్రిగా ఉండి పట్టించుకోని గంగుల కమలాకర్ ఇప్పుడు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న 5.7 టిఎంసి నీటితో కలిపి ఈ నెల 15 తారీఖు వరకు 6.5 టిఎంసి వరకు నిల్వ ఉంటుందని తెలిపారు.మిడ్ మానేరు నుండి సరిపోయేంత నీటిని లోయర్ మానేరు డ్యామ్‌కు



తరలిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు.జూలై నెల వరకు కరీంనగర్ కార్పొరేషన్ త్రాగు నీటికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గంగులకు అన్నీ తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకం తీసుకరావడాన్ని ప్రతి పక్షాలు తట్టుకోలేకపోతున్నాయని గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు రూపాయలు సంపాదించారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.ఈ విలేఖరుల సమావేశంలో దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, జెడి రమేష్, దండి రవీందర్, కీర్తి కుమార్, ఆస్తాపురం రమేష్, జూపాక సుదర్శన్,ఉప్పరి అజయ్, సాయిరాం, మాసుం ఖాన్, బషీర్, ఇమామ్, ఆంజనేయులు, యనమల మంజుల,హనీఫ్, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడి వెంకట్ రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ

# నిర్మాణానికి విరాళం అందించిన "అల్ఫోర్స్" డా. వి. నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సమాజ శ్రేయస్సు కోరేవారికి సమాజంలో అత్యుత్తమ స్థానం లభిస్తుందని, సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం ద్వారా ఎంతో తృప్తిని స్తుందని వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో శ్రీ లక్ష్మీ ఆలయ అభివృద్ధి కమిటీ వారిచే ఏర్పాటు చేయబడినటువంటి ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడుతూ దేవాలయాలు నిర్మించడం వలన సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, ప్రజలందరూ శాంతియుత జీవనాన్ని కొనసాగించేందుకు



అవకాశం ఉంటుందని వారు చెప్పారు. వివిఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నో దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని ముఖ్యంగా చరిత్ర గల దేవాలయాల పునర్నిర్మాణం కోసం కూడా చేయూతనందించిందని తెలుపుతూ ఈ సేవా భావం ప్రక్రియ కొనసాగింపులో భాగంగా నేడు లక్ష్మీపూర్‌లో శ్రీ లక్ష్మీ దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ.1,01,116/- విరాళం ఇవ్వడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సభ్యులను సూచిస్తూ సకాలంలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బుర్ర శరత్ బాబు, కోశాధికారి సిహెచ్. జితేందర్రావు, ప్రసాద్, కిరణ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తున్న నరేందర్ రెడ్డిని ఆత్మీయంగా సత్కరించారు.

### పదవి విరమణ చేసిన ఏఎస్సైని

## సన్మానించిన సీఐ ప్రకాష్ గౌడ్

**సూర్య గంగాధర**



గంగాధర పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఏఎస్సై దాసరి రమణారెడ్డి పదవి విరమణ చేసిన సందర్భంగా గంగాధర పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వంశీ కృష్ణ ఆధ్వర్యంలో సీఐ ప్రకాష్ గౌడ్ మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. శాలువాతో సత్కరించారు. రమణారెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కిష్టయ్య, హెచ్‌సీలు శ్రీనివాస్, భగవాన్ రెడ్డి, చంద్రమౌళి, తోటి సిబ్బంది ఘనంగా సన్మానించటం జరిగింది.

### సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన పురుమల్ల

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని, దుర్శేడ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పథకాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రారంభించినారు.ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంరెడ్డి రాం రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్, గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

### రెండు రోజులు ఫోటో స్టూడియోలు బందు

**సూర్య చొప్పదండి**

ప్రింటింగ్, ఇంకు, పివిసి ధరలు పెరిగినందున ఫోటో స్టూడియో ధరల పెంచాలని చొప్పదండి మండలంలో బుధవారం, గురువారం రోజులు రెండు రోజులపాటు ఫోటో స్టూడియోలు బంద్ ఉంటాయని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ తెలిపారు. స్టూడియోలలో పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోటో ఫ్రేమ్స్ ధరలు పెంచడానికి రెండు రోజుల పాటు బందు నిర్వహిస్తున్నామని కస్టమర్లు, ప్రజలు బందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నాంపల్లి నరేష్, కోశాధికారి సామల కిషోర్, ప్రధాన కార్యదర్శి తెలుకుంట్ల వేణు, ప్రచార కార్యదర్శి పెద్దెల్లి శ్యామ్, సభ్యులు సిరిపురం శ్రీనివాస్, తాటిపల్లి శివ, పెద్ది శ్రీనివాస్, నెల్లి శేఖర్, వద్దూరి శశి, సుధాకర్, మహేష్ మామిడాల చింటూ తదితరులు పాల్గొన్నారు.

**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE AT KARIMNAGAR**
**O.S.No.372 of 2021**

Between:
**Bank Of India, Karimnagar R/by its Branch Manager S.Prasad**
.....Plaintiff

AND

**Kotagiri Srinivas**
....Defendant

To,

**Kotagiri Srinivas S/o. Laxmaiah R/o H.No.5-2-123, Ahmadpura locality of Karimnagar District, Cell:9866533255**
...Defendant

Take notice that the above Suit is filed by the above-named Plaintiff against you for Recovery of money of Rs.93970/- with future interest @ 8.80% and the same is posted on **01.05.2025 at 10.30 A.M.** for your appearance. You are hereby directed by the Hon'ble court to appear before the said court on the date and time mentioned above. Otherwise, the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
**Sd/-**
**AMBALLA MADHAVI**
**Advocate**
**Off: 7-2-894, Mankammathota, Karimnagar**
**Ph.no. 9849688963**


**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ నియోజకవర్గానికి చెందిన 136 మంది లబ్ధిదారులకు సుమారు 33 లక్షల 29,500 విలువ గల చెక్కులను కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్, కొత్తపెల్లి మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు తోట రాములు, కంసాల శ్రీనివాస్, దుర్శెడ్ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, నాయకులు పండుగ నర్సయ్య, నయీమ్, ప్రశాంత్ రెడ్డి, గంగాధర చందు, జెల్లోజి శ్రీనివాస్, పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో పండంటి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**సూర్య వీణవంక/శంకరపట్నం**



శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన చిన్న గంట అనుష, కేశవపట్నం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ సర్కారు దవాఖాన లో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం కార్పొరేట్ తరహాలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందుతుందనడానికి నిదర్శనం ఇదేనని డాక్టర్ గొట్టె శ్రవణ్ కుమార్ అన్నారు.నార్మల్ డెలివరీలకు ప్రాథమిక వైద్య కేంద్రాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యురాలు మహేశ్వరి, సూపర్వైజర్, సరోజినీ దేవి, ఏఎన్ఎమ్స్ సరస్వతి, వినోద, స్టాఫ్ నర్స్ రజిత ఆశా వర్కర్ లావణ్యలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

**- మంత్రి పొన్నం ప్రభాకర్ -అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాల అమలు**

**- సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ప్రారంభించిన మంత్రి**



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు,మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్కు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు.

**- జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా..**

రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వే ను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాలు ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు 3275 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ అంబేద్కర్ స్టేడియానికి నిధులివ్వండి

**- సింథటిక్ ట్రాక్‌లను ఏర్పాటు చేయండి - ఓపెన్ గ్యాలరీలకు రక్షణ ఏర్పాట్లు కల్పించండి**

**- కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయకు బండి సంజయ్ విజప్తి**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఖేలో ఇండియా పథకంలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర కార్మిక, ఉపాధి, క్రీడా వ్యవహారాల శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కోరారు.మంగళవారం ఇదే అంశంపై ఢిల్లీకి విచ్చేసిన కరీంనగర్ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేశ్ కుమార్ లతో కలిసి బండి సంజయ్ కేంద్ర మంత్రి మాండవీయను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ "తెలంగాణలోని అత్యంత పెద్ద నగరాలలో ఒకటైన కరీంనగర్ విద్య, క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు పొందింది. అందులో భాగంగా కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, వైద్య కళాశాలలతోపాటు ఇతర విద్యాసంస్థలున్నాయి. ముఖ్యంగా క్రీడల్లో కరీంనగర్ ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. అర్జున అవార్డు గ్రహీత మడాసు శ్రీనివాసరావు కరీంనగర్‌కు చెందిన వారే. దీనిని దృష్టిలో ఉంచుకుని ఖేలో ఇండియా లేదా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర పథకాల ద్వారా కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయాలి."అని కోరారు. ఈ సందర్భంగా సునీల్ రావుతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని క్రీడా సదుపాయాలను వివరించారు. "1986లో 22.20 ఎకరాల భూమి బహుళ ప్రయోజన ఈ క్రీడా స్టేడియం కోసం కేటాయించారు.1998-2000 మధ్య ఎంపీ లాడ్స్, సింగరేణి కాలరీస్, ఎన్టీపీసీ, ఇతర ప్రైవేట్ సంస్థల సహకారంతో లెవెలింగ్, గ్యాలరీలు, 8-లేన్ 400 మీటర్ల అథ్లెటిక్స్ ట్రాక్ వంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. అయితే రోజురోజుకూ అథ్లెట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత మట్టి ట్రాక్ కారణంగా అనేక మంది గాయాల బారిన పడుతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ స్టేడియం అభివృద్ధిలో భాగంగా " 8-లేన్ సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ వల్ల మట్టి ట్రాక్ స్థానంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయండి. అట్లాగే అథ్లెట్లు రాత్రి వేళల్లో కూడా సాధన చేసేందుకు ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు పోటీలు జరుగుతున్నప్పుడు ప్రస్తుత ఓపెన్ గ్యాలరీ(10)ల్లో క్రీడాకారులు, ప్రేక్షకులకు రక్షణ లేకుండా ఇబ్బంది కలిగిస్తున్నందున గ్యాలరీలపై తగిన (కెనోపీ) ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలి."అని కోరారు. తద్వారా కరీంనగర్ అథ్లెట్లు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ చేసి దేశానికి గౌరవం తీసుకురావడానికి అనేక అవకాశాలున్నాయని పేర్కొన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం అయ్యింది. మృతుని వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుని వివరాలు తెలిసిన వాళ్లు జగిత్యాల రూరల్ సిఐ సెల్ 87126 56816, రూరల్ ఎస్ఐ 8712656822 నెంబర్ల కి సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.



# మానకొండూరు పోలీసుస్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన సి.పి

**- గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని**

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ : గౌష్ ఆలం**

**సూర్య - మానకొండూర్**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని మానకొండూరు పోలీస్ స్టేషన్లను మంగళవారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగి పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించ బడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకు న్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. మానకొండూరు పోలీసు స్టేషన్ పరిధిలో గల అన్నీ గ్రామాలను సెక్టార్లుగా,సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు.రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్,రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు.నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ. లక్ష్మీనారాయణ, ఎస్సై క్రాంతి కుమార్,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# లారీల్లో సామర్థ్యానికి మించిన లోడు...!

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

యాసంగి పంట చేతికందే సమయం ఆసన్నమైంది. కొద్ది రోజుల్లో గ్రామాల్లో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. కేంద్రాల నుండి దాన్యాన్ని మిల్లర్లకు చేరవేయడం కోసం లారీలను వినియోగిస్తుంటారు. అయితే లారీల యజమానులు సామర్థ్యానికి మించి దాన్యాన్ని లారీలలో నింపి మిల్లర్లకు చేరవేస్తుంటారు. ఈ క్రమంలో రోడ్లపై లారీలలో సాంకేతిక లోపాలు తలెత్తి ఆగిపోవడమే కాకుండా అప్పుడప్పుడు రన్నింగ్ లో లారీల టైర్లు పేలుతుంటాయి. ఈ నేపథ్యంలో లారీలు బోల్తా పడటం, అదుపు తప్పి ఎదురుగా వస్తున్న వాహనాలను డీ కొట్టడం జరుగుతుంటాయి. ఈ ప్రమాదాల్లో ఎంతో మంది విగత జీవులవడమే కాకుండా మరేంతో మంది శాశ్వత అంగ వైఖల్యంతో బాధపడుతుంటారు. వీటన్నింటికి కారణమైన లారీలలో సామర్థ్యానికి మించి లోడు వేయడాన్ని నియంత్రించడంలో అధికారులు విఫలం అవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లాలో ఈ యాసంగిలో రైతులు 2,93,000 ఎకరాలలో వరి దాన్యం పండించారు. వీటి ద్వారా సుమారు 6 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల దాన్యం దిగుబడి వస్తుందని అంచనా కాగా ఇందులో సీడ్ ప్రొడక్షన్ కు దాన్యాన్ని మినహాయిస్తే 5.50 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేయడం లక్ష్యంగా అధికారులు నిర్ణయించారు. ఇందులో దొడ్డు రకంతో పాటు సన్న రకం దాన్యాన్ని కూడా ఈ యేడు రైతులు పండించారు. సన్న రకాలు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ 500 బోనస్ కూడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ దాన్యం సేకరించడం కోసం జిల్లాలో 407 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో ఐకేపి, డిసిఎంఎస్, మెప్మా కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి. వీటి ద్వారా కొనుగోలు చేసిన దాన్యాన్ని జిల్లాలోని సుమారు 74 మిల్లులకు దాన్యాన్ని కేటాయిస్తారు. రైతుల నుండి కొనుగోలు చేసిన దాన్యాన్ని లారీలలో ఈ మిల్లులకు తరలిస్తారు. ఒక్కోసారి ఇతర జిల్లాలలోని మిల్లులకు కూడా ధాన్యాన్ని చేరవేయవలసి ఉంటుంది. అయితే కొందరు లారీల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యాన్ని మించి లోడు వేస్తుంటారు. ఈ క్రమంలో రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయి. ప్రస్తుత వేసవి కాలంలో లారీల టైర్ల పై ఒత్తిడి ఎక్కువై కూడా పేలుతుంటాయి. సాదారణంగా లారీలు 10 మెట్రిక్ టన్నులు, 17 మెట్రిక్ టన్నులు, 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. రోడ్డు రవాణా శాఖ అధికారులు లారీలలో సామర్థ్యాన్ని మించి లోడు వేయకుండా తనిఖీలు నిర్వహించవలసి ఉంటుంది. అయితే సంబంధత శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వలన లారీలలో అధిక లోడు వేసి తరలిస్తుంటారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలో దాన్యం ట్రాన్స్పోర్ట్ కు సరిపడా లారీలు లేకపోవడం వల్ల కూడా త్వరగా దాన్యాన్ని తరలించే ఉద్దేశంతో ఎక్కువ బరువు వేస్తుంటారన్న వాదన కూడా వినిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీలలో సామర్థ్యానికి మించి బరువు వేయకుండా చర్యలు చేపట్టాలని, తద్వారా కొంత వరకైనా రోడ్డు ప్రమాదాలను నియంత్రించిన వారవుతారని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# అక్రమ అరెస్టులతోటి ప్రజా ఉద్యమాల్ని ఆపలేరు

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలని ఆపలేరని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు జరిగే ధర్నాకు వెళ్లకుండా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాతంగి శంకర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ లను ఉదయం అరెస్ట్ చేయడం జరిగింది . కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల భూమిని వేలం వేయడం కోసం ప్రయత్నిస్తే దాన్ని నిరసిస్తూ విద్యార్థి సంఘ నాయకులపై ప్రభుత్వం చేసిన దమన కాండ నిరసిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు సిపిఎం పార్టీ ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను నిలువరించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం




పార్టీ కార్యకర్తలను నాయకులను ఎక్కడికి అక్కడ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రభుత్వానికి రంగారెడ్డి జిల్లాలో అన్యాక్రాంతమైన అనేక భూములు ఉన్నాయని వాటిని స్వాధీనపరచుకోవచ్చని అన్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రజలకు విద్యనందిస్తున్నటువంటి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ని మరింత అభివృద్ధి పరచడం కోసం మేధావులను తీర్చిదిద్దడం కోసం, రీసర్చ్ కోసం ఈ 400 ఎకరాల భూమిని %ఎజఖ% కి రిజిస్ట్రేషన్ చేసి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. అంతేకానీ యూనివర్సిటీకి భూములు ఉండాలని భూముల పరిరక్షణ కోసం ఆందోళన చేస్తున్న నాయకులు నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా వెంటనే పెట్టిన అక్రమ కేసులని రద్దుచేసి ఈ భూమిని వేలాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం ఈ పోరాటాన్ని రాష్ట్రవ్యాప్త గా విస్తరిస్తామన హెచ్చరించారు.

## చర్లభూత్కూరు లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సుడా ఛైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చర్లభూత్కూర్ గ్రామంలో ప్రారంభించారు.
అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధనవంతుడు పేదవాడు ఒకే రకమైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు.ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి,కాంరెడ్డి రాంరెడ్డి,నరేష్ రెడ్డి,నారాయణ గౌడ్,ఆర్ఐ లు కనుకరాజ్,వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్,ప్రశాంత్ రెడ్డి,డీలర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డీ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీ.ఆర్.ఎస్వి

**సూర్య కరీంనగర్ టౌన్**

హెచ్ సి యూ భూముల వేలం వేయడాన్నీ వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ , నగర అధ్యక్షుడు బొంకురి మోహన్ ఆధ్వర్యంలో శాతవాహన విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది .ఈ సందర్భంగా శాతవాహన యూనివర్సిటీ బీఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ , నగర అధ్యక్షుడు బొంకూర్ మోహన్ మాట్లాడుతూ ప్రఖ్యాత కలిగిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వెంటనే రద్దు చెయ్యాలి విశ్వవిద్యాలయాల భూముల జోలికి వస్తే భారత రాష్ట్ర సమితి విద్యార్థి నాయకులుగా చూస్తూ ఊరుకోమని ఎక్కడికక్కడ కాంగ్రెస్ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని రోడ్లమీద తిరగనియ్యమని హెచ్చరించడం జరిగింది.హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ మీద కనీస అవగాహన లేని వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం రాష్ట్ర ప్రజలతోపాటు విద్యార్థుల పాలిట శాపంగా మారింది కాబట్టి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో పెద్ద ఎత్తున భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర సీనియర్ నాయకులు నారదాసు వసంతరావు , భారత రాష్ట్ర సమితి కరీంనగర్ యువజన విభాగం ప్రతినిధి వొడ్నాల రాజు , ఎస్ ఆర్ ఆర్ కళాశాల అధ్యక్షుడు నాయిని అన్వేష్ , సీనియర్ నాయకులు బోడా ఆంజనేయులు , మామిడిపల్లి సాయి , శనిగరం సతీష్ , సయ్యద్ సోహెల్ , బద్దం ప్రవీణ్ రెడ్డి , నదీమ్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ కార్యవర్గాన్ని అభినందించిన "అల్ఫోర్స్" డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వ్యాయమ ఉపాధ్యాయ వృత్తి చాలా విశిష్టమైనదని, విద్యార్థుల మనోవికాసానికి ఎంతో తోడ్పాటునందిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో కరీంనగర్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గ అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుల యొక్క పాత్ర ఎనలేనిదని, వారి ద్వారా సమాజంలో క్రీడాభివృద్ధి జరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.ముఖ్యంగా విద్యార్థులను వివిధ రంగాలలో విజేతలుగా తీర్చిదిద్దడానికి వారు చేసే అటువంటి కృషి చాలా ప్రశంసనీయమైనదని కొనియాడుతూ వారికి అన్ని రకాలుగా వనరులను కల్పించి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలని చెప్పారు.ఈ సందర్భంగా వారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బాబు శ్రీనివాస్, కార్యదర్శి ఆదేపు శ్రీనివాస్ లను ఆత్మీయంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమా విద్య ఉపాధ్యాయులు గిన్నె లక్ష్మణ్, నరసయ్య, బన్సీలాల్ , పోతన శ్రీనివాస్, వీరన్న, ఎస్. రమేష్, హరికిషన్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికై తమ వంతు చేయూత అందిస్తామని, అల్ఫోర్స్ విద్యా సంస్థల లాంటి వారి ప్రోత్సాహంతో కరీంనగర్ జిల్లా క్రీడా రంగానికి వన్నె తెస్తామని చెప్పారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా అదికార ప్రతినిధి ముల్కల మల్లేశం

**సూర్య గన్నేరువరం**



పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముల్కల మల్లేశం అన్నారు.గన్నెరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డ్ ద్వార సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటాలకి క్షీరాబిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముల్కల మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని,ఎన్నికల సందర్భంగా ప్రజలకి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందనీ కొనియాడారు. రాజీవ్ యువ వికాసం ద్వారా యువజన ఆర్థిక స్వావలంబన చేకూరాలని రాష్ట్ర ప్రభుత్వం సుమారు 6 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పతకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రవ ంంలో ఎర్రల రాజయ్య,బొల్లి రవీందర్, చాడ సతీశ్ రెడ్డి,బొల్లి శంకరయ్య, కుర్మెల్లి సంతోష్,రమేశ్,కృష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో మంగళవారం కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం గ్రామంలోని మేడిపల్లి ఆనంద్ రెడ్డి తల్లి అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అలాగే గ్రామా నికి చెందిన మంగళా రపు గంగన్న తండ్రి భూమయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి ,ఆకుల రాజిరెడ్డి ,నరసింహారెడ్డి ,మల్లేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసాడి హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బేర మహేష్ ,రాజన్న , ఎండి ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల అణిచివేతను ఖండిస్తున్నాం

### - చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన,కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ మాజీ ఎం ఎల్ ఏ సుంకె రవిశంకర్ తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరవీరుల త్యాగాల ఫలమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతులు సాధించుకుందని,అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారన్నారు. దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నదని,యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం అన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పదన్నారు.ఈ అంశంలో అన్ని రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు

**సూర్య కరీంనగర్ టౌన్**




వావిలాలపల్లి చెందిన యాళ్ల మణిదీప్ రెడ్డి జ్ఞాపకార్థంగా ఈ వేసవికాలం దృష్టిలో పెట్టుకోని వారి కుటుంబ సభ్యులు, మిత్రులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినారు.ముఖ్య అతిథిగా డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారి వేణు, యాళ్ల సందీప్ రెడ్డి, రామటెంకి అవినాష్, ఎడ్ల శ్రీకాంత్, బత్తిని విష్ణు,బన్న, హర్ష వర్ధన్, అఖిలేష్, తదితరులు పాల్గొని ప్రారంభించడం జరిగింది.

## మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి లో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు

### - నూతనంగా స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి. సోనిను నియమించిన జిల్లా కలెక్టర్

**సూర్య మంథని**

మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని, స్త్రీ వైద్య నిపుణురాలు ని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేశామన్నారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, అవసంమైన రోగులు ఈ సేవలను వినియోగించు కోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**సూర్య కొత్తపల్లి**



దేశంలోనే గొప్ప బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ అన్నారు. నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లాలోని సర్వాయి పాపన్న గౌడ్ అభిమానులకు పిలుపునిచ్చారు. ఆనాడు ఎంతోమందిని ఎదిరించి వీరోచితంగా పోరాడిన మహోన్నతమైన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు . వారిని స్పూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు మరింత ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ, గణేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# నీరు అందక పంట పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుంది.

**- పంటలు కోతకు వచ్చేచివరి దశల్లో ఉన్నాయి. రైతుల పంటలను కాపాడండి.... సాగునీటిని అందించండి...**

**- బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి**

**సూర్య, కొత్తపల్లి కరీంనగర్ రూరల్**

కరీంనగర్ రూరల్ గ్రామాల్లో, కొత్తపల్లి లో సాగునీరు లేక కోతకు వచ్చిన పంటలు కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించడానికి చర్యలు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు.బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ రూరల్ మండలం, కొత్త పల్లి లో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ఉన్న డి 93 కాలువ ద్వారా నీరు



అందక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇట్టి కాలువ ద్వారా ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు పొలాలకు నీరు అందక వందల ఎకరాలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. నీళ్లు లేక పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డి 93 కాలువకు అందవలసిన నీరు అందని కారణంగా , కాలువ మీద ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు , నీరు అందక నష్టాల పాలవుతున్నారని, ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలోని పంట పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డి 93 కాలువ కు సాగు నీటిని విడుదల చేసి, రైతులను ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొత్త పల్లి మాజీ ఎంపీపీ వాసాల రమేష్, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షులు శేఖర్, లక్ష్మారెడ్డి నరసింహారెడ్డి, హరిప్రసాద్, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సంపత్, బోనాల మోహన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిట్టూరు శ్రీనివాస్, వేముల చంద్రశేఖర్, రవి ప్రసాద్ ల తో పాటురైతులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

**సూర్య, కోనరావుపేట**



అక్రమ అరెస్టులు అప్రజాస్వామి కమని, అరెస్టులతో బిజెపి నాయకులను ఏమి చేయలేరని పార్టీ మండలాధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ అన్నారు. మంగళవారం మండలంలోని పలువురు బిజెపి నాయకులను పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేశారు. ఈసందర్భంగా బాలాజీ మాట్లా డుతూ.... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్‌సియు భూములను అమ్ముకుందా అడ్డుపడితే అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టుల ద్వారా ప్రభుత్వం ఏం చేయలేదని, అర్ధరాత్రి జేసీబీలు పెట్టి భూమిని చదును చేయడం నిజంగా సిగ్గుచేటన్నారు. వన్యప్రాణులు ప్రకృతిని కాపాడాల్సిన ప్రభుత్వమే కాసుల కోసం భూమిని చదును చేయడం సరికాదని ఆరోపించారు. అంతేకాకుండా విద్యార్థులను కాపాడాల్సిన పోలీసులే దౌర్జన్యంగా ప్రవర్తించి అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. భూముల రక్షణ కోసం ముందుంటామని వెల్లడించారు. అరెస్టైన వారిలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరాగోని సురేష్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చల్ల జితేందర్ రెడ్డి,బీజేవైఎం ఉపాధ్యక్షుడు పొన్నం మహేష్ ఉన్నారు.

# ధర్మారంలో ఎల్లమ్మ బోనాలు

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఒక్కపొద్దులతో ఎల్లమ్మ తల్లికి బోనాలు వండి డప్పుచప్పుళ్ళతో బైండ్ల వారి నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారికి పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగళి వెంకన్న,గౌడ సంఘం అధ్యక్షుడు శశికాంత్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ పొన్నం పర్శరాములు,ప్రధాన కార్యదర్శి వెంగళి దేవయ్య గౌడ్, కోశాధికారి మోతుకు పర్శరాములు గౌడ్, సంఘ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ జన్మదినం సందర్భంగా అనాథలైన పిల్లలకు ఆర్థిక సాయం.

**సూర్య, ఎండపల్లి**



మండలంలోని మారేడుపల్లి లో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మారేడుపల్లె గ్రామంలో ఇటీవల తండ్రిని కోల్పోయి అనాథలైనా నిరుపేద కుటుంబానికి చెందిన బిట్టు వర్షిత ,అశ్విత్ , కుటుంబానికి పీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, మండల నాయకులు కార్యకర్తలు తరపున 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి,ఇద్దరు పిల్లలకి ఉచిత విద్య వసతి ఇప్పిస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మాట ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు బాలసాని మల్లేశం గౌడ్,వైస్ చైర్మన్ గోల్ల తిరుపతి మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్ ,పూదరి రమేష్ ,సందీప్ రెడ్డి, డైరెక్టర్లు పోలోజు శ్రీనివాస్ ,సంజీవ్ ,మన్నే జితేందర్ ,,గెల్లు శ్రీనివాస్ ,వడకాపురం రవి ,మహేందర్ ,శ్రీనివాస్ ,సురేష్ పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులపై ప్రధాని ఫోటోను ముద్రించాలి.

**సూర్య, మల్యాల**



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపట్టిన రేషన్ కార్డుల మంజూరు కార్యక్రమంలో భాగంగా జారీ చేసే కార్డులపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫోటోను ముద్రించాలని మండల బిజెపి అధ్యక్షులు గాజుల మల్లేశం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఆహార భద్రత చట్టం ప్రకారం నిరుపేదలకు పదివేల కోట్లు సబ్సిడీ ఇచ్చి ఉచితంగా కేంద్రం బియ్యం పంపిణి చేస్తే అది రాష్ట్ర ప్రభుత్వం యొక్క గొప్ప అని చెప్పుకోవడం సిగ్గుచేటని సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది అన్నట్టుగా ఉందని విమర్శించారు.. గత అయిదు సంవత్సరాలనుండి ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కార్యక్రమం కింద తెలంగాణాలోని మూడు కోట్ల యాభై లక్షల మందికి ప్రతి నెల ఆరు కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తున్నారని అన్నారు. కాబట్టి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే కొత్త రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి ఫోటో సంభంధిత శాఖ మంత్రి ఫోటోతో పాటు ప్రోటోకాల్ ప్రకారం ప్రధానమంత్రి ఫోటో కూడా ముద్రించాలని గాజుల మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిలో తొంభై శాతం నిధులు కేంద్రానివేనని అభివృద్ధి పనులు జరిగిన చోట కేంద్ర ప్రభుత్వం వాటాను రాష్ట్ర ప్రభుత్వం వాటాను సూచించే బోర్డులను ఏర్పాటు చేసి పారదర్శకమైన పాలనను అందించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణను చిన్న చూపు చూస్తుందని అభివృద్ధికి నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని గ్రామాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు నిధులు వెచ్చిస్తుంటే అవి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అని ఎమ్మెల్యేలు చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగిన ప్రతి చోట ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో మరియు నిత్యావసర సరుకులు పంపిణి చేసే ప్రతి చోట ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ప్రధానమంత్రి ఫోటోను ఉంచాలని అన్నారు.

# స్వయం ఉపాధి తో యువత తమ కాళ్లపై తాము నిలబడాలి

**సూర్య, మేడిపల్లి**

స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పుకొని యువత తమ కాళ్ళపై తము నిలబడి తమ ఆర్థిక స్థితి గతులు మెరుగు పరుచుకొనేందుకు యువతకు సబ్సిడీతో కూడిన ఆర్థిక సాయాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మంగళవారం రోజు ఎంపిడిఓ పద్మావతి తెలిపారు.బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి 4200మందికి ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందని అన్నారు.అర్హులైన అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా సంబంధిత ప్రతులను జతపరిచి ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన సేవా కేంద్రంలో సమర్పించాలని అన్నారు.ఈ నెల 14తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.యూనిట్ ధర 50000/-రూపాయల వరకు వంద శాతం రాయితీ వర్తిస్తుంది.ఒక లక్ష యూనిట్లకు 90శాతం రాయితీ,10శాతం బ్యాంక్ రుణం పొందవచ్చు,2లక్షల యూనిట్లకు 70శాతం రాయితీ 30శాతం బ్యాంక్ రుణం పొందవచ్చు అని అన్నారు.

# దమ్ముంటే చర్చకు సిద్ధమా?....

**- సన్న బియ్యంలో రాష్ట్రం వాటా ఎంత?**

**- కేంద్రం ప్రభుత్వం వాటా ఎంత ప్రకటించండి**

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి**

**సూర్య, వీణవంక/శంకరపట్నం**



రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తుందని రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ నాయకులు డబ్బా కొట్టుకు ంటూ గొప్పలు చెప్పుకోవద్దని.దమ్ముంటే సన్న బియ్యం లో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత? కేంద్ర ప్రభుత్వం వాటా ఎంత? 6 కిలోల బియ్యంలో ఐదు కిలోల బియ్యాన్ని 40 రూపాయల చొప్పున కేంద్రమే అందిస్తుందని. ఒక కిలో బియ్యం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని చర్చలకు సిద్ధమా అని.రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ నాయకులు ప్రకటించాలని.బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడా వెంకట్ రెడ్డి డిమాండ్ చేస్తూ ఓ ప్రకటన ద్వారా కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు.

# అక్రమ అరెస్టుల తో ఉద్యమం ఆగదు

**సూర్య, చందుర్తి**

హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమి తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్న భాజపా యువమోర్చా నాయకులను అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటు చందుర్తి యువమోర్చా అధ్యక్షులు రాజశేఖర్ అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని నిన్నటి రోజున యువ మోర్చా అధ్యక్షులు పిలుపు ఇవ్వడం తో చందుర్తి మండల కేంద్రం లో పోలీస్ అక్రమ అరెస్ట్ చేయడం జరిగిందని ఇప్పటి కైనా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇటువంటి పనులు చేయవద్దని చేసిన యడల బీజేవైఎం సహించబోదు అని మండల యువ మోర్చా అధ్యక్షులు మొత్కపల్లి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి, సిరికొండ తిరుపతి అన్నారు.

## ఛలో ఢిల్లీ ధర్నాకు తరలిన జగిత్యాల జిల్లా బిసి నాయకులు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



బిసి రిజర్వేషన్ బిల్లును పార్లమెం టులో ఆమోదించాలని డిమాండ్ చేస్తూ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్వర్యంలో ఏప్రిల్ 2న న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే బిసిల పోరు గర్జన మహా ధర్నా కార్యక్రమానికి జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిసిలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేసిన తీర్మానం మేరకు కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిసి బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో జరుగబోయే బిసిల మహా ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లిన వారిలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు శేర్ నర్సారెడ్డితో పాటు బిసి మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ, జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు గురిజెల రాజారెడ్డి, దేశెట్టి జీవన్, కోల నారాయణ, సంగు ప్రతాప్, బుస్స రవి, రాచకొండ పురుషోత్తం, నాలువాల సురేష్, బింగి నరేష్, పులి రాజాం,కసుల గంగారెడ్డి, పెండెం గంగాధర్, సదుల ప్రభాకర్, జయశ్రీ, మేళ్ళ గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం మహితాపూర్ గ్రామానికి చెందిన చెర్లకొండాపూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపా ధ్యాయుడుగా పని చేస్తున్న జాతీయవాద ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త దొంగ జితేందర్ రెడ్డి ఆరవ సారి రక్తదానం చేసారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో గల నేలవెల్లి బ్లడ్ బ్యాంకు లో రక్తదానం చేసిన జాతీయవాద ఉపాధ్యాయుడిని తెలంగాణ యాదవ మహాసభ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అభినందించారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**సూర్య, కోనరావుపేట**

పాస్టర్ ప్రవీణ్ మృతి కి నిరసనగా కోనరావుపేట మండల కేంద్రంలో క్రైస్తవులు, పాస్టర్లు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ప్రవీణ్ ది హత్యేనని, ఆయన మృతి పై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. క్రైస్తవులపై దాడులను అరికట్టేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజల ఆరోగ్యం,సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

ప్రజల ఆరోగ్యం,సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలంలో మహితపూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలతో నిర్మించిన పల్లె దావకాన భవనాన్ని ప్రారంభించి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ పథకాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు.గ్రామంలో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 14 లక్షలతో నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,గ్రామానికి చెందిన 7గురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1 లక్ష5 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని,సన్నబియ్యం పంపిణీ నిరుపేదల పాలిట వరం అని అన్నారు.సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత అందుతుందని అన్నారు.తెలంగాణ



రాష్ట్రంలో అత్యధిక పల్లె దవాఖానా లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయని,తల్లి పిల్లలకు,అంటూ రోగాల నివారణ,వివిధ పరీక్షలు,టీకాలు వంటి అనేక వ్యాధులకు ఉపయోగం పల్లె దవాఖానా అని అన్నారు.రోగం వచ్చిన తర్వాత కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు.రాష్ట్రంలో 84 లక్షల కుటుంబాలకు ఉపయోగం ఇ పథకం అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో 86వేల కార్డులు,2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల బియ్యం తో ఈ పథకం ఉపయోగం అన్నారు.త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తాం అని,సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న బియ్యం పండించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు.సన్న వడ్ల కు 500 బోనస్ ఇవ్వడం తో రైతులకు మేలు జరిగిందని,జగిత్యాల పట్టణం లో 30 కోట్ల తో పనులు జరుగుతున్నాయి అన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమం అభివృద్ధి లో దూసుకుపోతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్,జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మెడికల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రవీందర్, ఎంపీఓ సుష్మా, పంచాయతీ రాజ్ ఏ.ఈ.ప్రసాద్ విజయ్ రెడ్డి,రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ %ూవీజ% ఛైర్మెన్ గన్నే రాజిరెడ్డి,మండల,పట్టణ నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,శ్రీనివాస్ గౌడ్, ముఖీద్ ,శ్రీనివాస్,అచ్యుత రావు,రాజీరెడ్డి,మోహన్,జక్కుల చంద్ర శేఖర్,తిరుపతి గౌడ్,రవీందర్ గౌడ్,గంప ఆనందం, కొల్ల నారాయణ దాసరి గంగాధర్ జలపతి తిరుపతి మల్లయ్య, సత్తన్న,కిషన్ రావు,మహేంద్ర బాబు,సురవిజయ్,చంద్ర తేజ,దశరత్,శుక్రూ,అధికారులు,నా యకులు, మహిళలు,రైతులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.మల్లయ్యా సత్తయ్య,కిషన్ రావు,మహేంద్ర బాబు,విజయ్,దాశరతం ,తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దారుఢ్యం తోనే మానసిక ఆరోగ్యం

## - ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**

శారీరక దారుఢ్యం తోనే మానసిక ఆరోగ్యం ఉంటుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణంలో సింగరేణి సి. ఎస్.ఆర్ నిధులు రూ.9లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు కి సింగరేణి సి.ఎం.డి.శ్రీధర్ తో ఉన్న అనుబంధం తో సింగరేణి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద రాయికల్ పట్టణములో ఓపెన్ జిమ్ ను మంచి ఆహ్లాదకరమైన ప్రదేశంలో, చుట్టూ పచ్చని చెట్ల మధ్య ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని,ఈ జిమ్ ఏర్పాటుకు కృషి



చేసిన మాజీ మునిసిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు ని అభినందించారు.అలాగే ఇట్టి జిమ్ ఏర్పాటుకు నిధులు సమకూర్చిన సింగరేణి వారికి ధన్యవాదాలు తెలియజేసారు.మారుతున్న కాలాన్ని బట్టి ప్రజలు అందరూ శారీరకంగా దృఢత్వం పొందినప్పుడే, మానసికంగా కూడా దృడంగా ఉండగలరని,అప్పుడే సంపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారని,అందుకు ఈ జిమ్ ఏర్పాటు సహాయ పడుతుందని అన్నారు. రాయికల్ పట్టణ ప్రజలు ఇట్టి జిమ్ ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే రాయికల్ పట్టణ విస్తీర్ణం దృష్ట్యా పట్టణంలో మరిన్ని జిమ్ లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ టి.మనోహర్,మున్సిపల్ ఏ.ఈ.సి.వి.ప్రసాద్,మాజీ మునిసిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ వైస్ చైర్మన్ రమాదేవి అచ్యుత రావు, మాజీ కౌన్సిలర్లు అనురాధ, కాంతారావు,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 11.95 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా

## - ఆర్ఎఫ్‌సీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస

**సూర్య-గోదావరిఖని:**

రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు 11.95 లక్షల మెట్రిక్ టన్నుల వేప పూతతో కూడిన యూరియాను సరఫరా చేసినట్లు ఆ కర్మాగారం చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ రాజహంస తెలిపారు. దేశంలో వ్యవసాయోత్పత్తిని పెంచడం, రైతులకు సరసమైన ధరలకు తగినంత, సకాలంలో యూరియాను అందించడానికి "మేక్ ఇన్ ఇండియా" చొరవతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఆర్ఎఫ్‌సీఎల్ అని వివరించారు. తెలంగాణకు 468954.76 మెట్రిక్ టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 178363.39 మెట్రిక్ టన్నులు, కర్ణాటకకు 191288.07 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్రకు 82986.39 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్‌కు 60640.38 మెట్రిక్ టన్నులు, తమిళనాడుకు 101520.99 మెట్రిక్ టన్నులు అని, మధ్యప్రదేశ్‌కు 111167.19 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాలకు సమయానుకూలంగా, తగినంత యూరియాను సరఫరా చేయడంలో ఆర్ఎఫ్‌సీఎల్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. భవిష్యత్తులో కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.510 కోట్ల ఆదాయాన్ని సాధించినట్లు తెలిపారు. ఆర్ఎఫ్‌సీఎల్ కర్మాగారం పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని, 1194921.17 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు,





అధికారులను ఉదయ్ రాజహంస అభినందించారు. అలాగే కర్మగారానికి మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మ్యాడం పల్లి లో రెండు బెంచీలు ప్రధానం చేసిన బిజెపి నాయకుడు కొక్కెర మల్లేష్ యాదవ్

**సూర్య మల్యాల**



మ్యాల మండలంలోని మ్యాడంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ లో బస్ స్టాప్ వద్ద మంగళవారం బిజెపి నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్ 2 బెంచీలను ప్రధానం చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని తెలుసుకుని అందజేశానని అన్నారు బెంచీలు ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు ప్రయాణికులుసంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# దైవ చింతన ద్వారా చెడు అలవాట్లు తగ్గించడమే దీక్షల ఉద్దేశం.

**సూర్య,రాయికల్**



దైవ చింతనతో చెడు అలవాట్లు తగ్గించడమే దీక్ష ఉద్దేశమని పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు.రాయికల్ మండలం చింతలూరు గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం లో మంగళవారం పలువురు యువకులు ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధారణ చేశారు .ఈ సందర్భంగా చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ, మనిషి తాను అనుసరిస్తున్న జీవన విధానమును మరింత వృద్ధి చేసుకోవడానికి నియమముగా నడుచుకొను విధమును దీక్ష అంటారని తెలిపారు. హైందవ ధర్మంలో,ఆధ్యాత్మిక వృద్ధికి దైవ దీక్షలు అనుసరణీయమని చెప్పారు.దైవ చింతన ద్వారా మానసిక ఉన్నతిని సాధించి సమాజం లో ధర్మవంతులైన పౌరులుగా ఎదగడానికి మన పూర్వీకులు అనుభవజ్ఞులైన గురువులు సూత్రీకరించినవి దీక్షలని వివరించారు.హనుమాన్ దీక్షలు, అయ్యప్ప దీక్షలు, శివ దీక్షలు, భవానీ దీక్ష ,సేవాలాల్ దీక్ష వంటి వాటి వల్ల యువతలో సేవా భావం సమైక్యత, ధర్మముగా జీవించడం అలవడుతుందని అన్నారు.ఏ పని అయినా ఒక నియమముగా, 5,11,21, 40 రోజులు చేస్తే అదే అలవాటుగా మారుతుందని తెలిపారు నియమబద్ధంగా,సంస్కారంతో భక్తిగా దీక్షలు తీసుకున్న వారు తాము చేసే వృత్తి లో ఉన్నతిని సాధిస్తారని దీక్షా స్వాములు విశ్వసిస్తారు.ఈ దీక్ష లో దండ్ల రవి,ఉప్పు రాకేష్,రఘు,మక్కల సాయిలు, కొత్త నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాస్ పథకానికి గడువు పెంపు.

## - సారంగపూర్ ఎంపీడీవో గంగాధర్.

**సూర్య సారంగాపూర్**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం గడవు ఈనెల 14 వరకు పొడగించినట్లు సారంగాపూర్ ఎంపీడీవో చౌడారపు గంగాధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన యువత ఆన్లైన్లో దరఖాస్తు చేసుకావాలన్నారు. నిరుద్యోగ యువకులకు 50వేల రూపాయలు 100% రాయితీ, లక్ష రూపాయల లోపు రుణాలకు 90 శాతం రాయితీ,లక్ష నుంచి రెండు లక్షల వరకు 80% రాయితీ, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు 70% రాయితీ వర్తిస్తుందని తెలిపారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో కుటుంబంలో ఒకరికే వర్తిస్తుందని అన్నారు. లక్ష 50 వేల లోపు గ్రామీణ ప్రాంతాల్లో వార్షికాదాయం ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో అయితే వార్షికోదాయం రెండు లక్షలు లోపు ఉండాలని అన్నారు. అర్హులందరూ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఫారాలను సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నేరుగా సమర్పించాలని దరఖాస్తుదారులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సారంగాపూర్ ఎంపీ డిఓ చౌడారపు గంగాధర్ పిలుపునిచ్చారు.

# వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలి

**సూర్య మంథని**



మంథని మండలం సిరిపురం గ్రామంలో సబ్ సెంటర్ సిరిపురం గద్దలపల్లి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎండాకాలంలో వచ్చే వడ దెబ్బ, వడగాలు ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పి హెచ్ సి వైద్య సిబ్బంది సూచించారు. ప్రజలు ప్రయాణించాల్సి వస్తే పొద్దున, సాయం త్రం బయటకు వెళ్లే ముందు తలకు రుమాలు, గొడుగు ఉపయోగించుకోవాలని నీళ్లు వెంట ఉంచుకోవాలని, వేసవిలో ఓఆర్ఎస్ గాని నిమ్మరసం ఉప్పు చక్కెర కలిపిన నీటిని తాగాలన్నారు.వడ దెబ్బ తగిలిన వారు సొమ్మసిల్లీ పోవడం, తలనొప్పి, జ్వరం వేగంగా గుండె కొట్టుకోవడం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు డాక్టర్ సలహాలు సూచనలు పాటించాలన్నారు ఈ కార్యక్రవ ంంలో ఎం ఎల్ హెచ్ పి .శ్రీజ, ఏఎన్ఎం వీరమ్మ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలో వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం హర్షనీయమని మాజీ ఎంపీపీ వాలీబాల్ మాజీ ఆటగాడు మల్యాల రామ్ చంద్ర గౌడ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పి విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రాత్రి సుభాష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేశారు. గత రెండు రోజులుగా కొనసాగిన ఇందులో సుమారు పది జట్లు పాల్గొన్నాయి. ఇందులో ఫైనల్ లో పాలకుర్తి మండలంలోని భూమల నాయక్ తండా జట్టు గెలుపొందగా రన్నరప్‌గా కమాన్ పూర్ మండలంలోని పేరా పల్లి జట్టు నిలిచింది. వీరికి బహుమతి ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. గెలిచిన జట్టుకు మాజీ ఎంపీపీ పోలేటి



మారుతి 5000 రూపాయలను అలాగే రన్నర్ అఫ్ జట్టుకు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు రంగ సత్యం గౌడ్ 3000 రూపాయలను అందజేశారు. సెమీ ఫైనల్ లో ఓడిపోయిన రెండు జట్లకు 2000 రూపాయల చొప్పున అలాగే ఉత్తమ క్రీడాకారులకు 500 చొప్పున సుందరం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి అందజేశారు. ఈ సందర్భంగా కమాన్పూర్ మండల కేంద్రంలో చాలా రోజుల తర్వాత వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగిందని దీని నిర్వహించిన సుభాష్ యూత్ క్లబ్ సభ్యులను కొని ఆడారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి క్రీడలు నిర్వహించి క్రీడాకారులను వెలికి తీయాలని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించాలని సూచించారు. ప్రతి క్రీడాకారుడు గెలిపిదేయంగా పనిచేయాలని కోరారు. అలాగే ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ ఆటగాడు నల్లవెల్లి శంకర్, అలవేన లక్ష్మీరాజం, మచ్చగిరి రాము, వెంగలి తిరుపతి, సుభాష్ యూత్ సభ్యులు అధ్యక్షుడు చిదురాల అజయ్,పంజా సాయిరాం గౌడ్, పల్లె అనుదీప్ గౌడ్, నరేష్, పెండ్యాల అమరేశ్వర్, ప్రవీణ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అందిస్తుంది కేంద్ర ప్రభుత్వమే

## - బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్

**సూర్య, కరీంనగర్ టౌన్**

దేశవ్యాప్తంగా ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని, ప్రస్తుతం రేషన్ షాపుల్లో కిలో బియ్యం కోసం రూ. 40 రూపాయలు ఖర్చు చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రూ.పది రూపాయలు కలిపి ఏదో ఉద్ధరించినట్టు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, వాస్తవాలు దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని బిజెపి కాంటెస్టెంట్ కార్పొరేటర్ తోట సాగర్ విమర్శించారు. మంగళవారం రోజున కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హౌసింగ్ బోర్డ్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఈ విషయంలో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారన్నారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం



కూడా ఇలానే గొప్పలు చెప్పుకుంటూ, ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంచేసిందన్నారు. వాస్తవాలు గ్రహించిన ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. రేషన్ బియ్యం పంపిణీలో కిలో బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు మాత్రమే కలిపి సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వమే అంతా తామే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం, ప్రచారం చేసుకోవడంపై ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. ఈ విషయంలో తప్పుడు ప్రచారాలతో, అవాస్తవాలతో ప్రజలను మోసం చేస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సరైన సమయంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు ఉచిత బియ్యం అందిస్తున్న మోదీ ప్రభుత్వంపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని, సన్న బియ్యం విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# హెచ్ సి యూ భూముల అమ్మకం నీతిమాలిన చర్య

## - మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్

**సూర్య, జమ్మికుంట**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మకానికి పెట్టడం నీతి మాలిన చర్యగా జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వవిద్యాయాలు క్రియాశీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. విశ్వవిద్యాలయ విద్యార్థుల పోరాటాల మూలంగానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని అన్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత యువతకు నిరుద్యోగులకు,ఉద్యోగాలు వస్తాయని ఎంతగానో ఆశించారని కానీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, విశ్వవిద్యాలయ భూములను అమ్మి వాటిని సొమ్ము చేసుకుని ప్రజాపాలన చేయడం అత్యంత దౌర్భాగ్యమని విమర్శించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడమే కాకుండా రాబోయే రోజులలో అన్ని జిల్లాల్లోని విశ్వవిద్యాల భూములను, ఇంటర్,డిగ్రీ కళాశాలకు చెందిన ప్రభుత్వ భూములు కూడా అమ్మడానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెనకాడదని ఆరోపించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలన ప్రజా సమస్యలు పట్టించుకుంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపైన దృష్టి సారించాలని సూచించారు. యూనివర్సిటీ భూమిలో జోలికి పోతే ఎంత పెద్ద నాయకుడైనా భూస్థాపితం కావాల్సిందేనని హెచ్చరించారు. విద్యార్థుల పైన లాటిచార్జ్ చేయడం వారిపై కేసులు నమోదు చేయడం మూలంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెడ్డ పేరు తప్పదని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే కేటాయించాలని, మాజీ జెడ్పిటిసి డాక్టర్.శ్రీరామ్ శ్యామ్ డిమాండ్ చేశారు.

# నూతన ఆర్థిక సంవత్సరంలో సంస్థ మంచి లాభాలు ఆర్జించాలి

## - జీఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ నూతన 2025-26వ ఆర్థిక సంవత్సరంలో సంస్థ మంచి లాభాలు ఆర్జించాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. నూతన ఆర్థిక సంవత్సరాన్ని



పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలోని ఫైనాన్స్ విభాగంలో ఏకౌంట్స్ సెక్షన్ లో లక్ష్మి దేవి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిధిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు శ్రీ జగనాధఆచార్యులు శాస్త్రోక్తంగా లక్ష్మి దేవి పూజా నిర్వహించారు. ఆర్జీ-2 ఏరియా ఈ ఆర్థిక సంవత్సరంలో మెరుగైన ఉత్పత్తి లక్ష్యాలు సాధించి సంస్థకు మంచి లాభాలు ఆర్జించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏరియా ఇంజనీర్ నరసింహారావు, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి & ఎస్ఓటు జీఎం ఏ.రాముడు, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఫైనాన్స్ మేనేజర్ తిరుపతి రెడ్డి, నాయకులు అన్నారావు, జీఎం ఆఫీస్ ఫైనాన్స్ విభాగం అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏపిఎ డివిజన్లో బొగ్గు ఉత్పత్తి 79 శాతం

## - జిఎం కొలిపాక నాగేశ్వరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఏపిఎ డివిజన్ బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వరరావు మంగళవారం వెల్లడించారు. వారు మాట్లాడుతూ 2024-25 వ ఆర్థిక సంవత్సరానికి అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు 5.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.10 లక్షల టన్నులు అనగా 79 శాతం ఉత్పత్తి తో పాటు 3.72 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. అలాగే మార్చి నెలలో నిర్దేశించిన 1.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.15 లక్షల టన్నులు అనగా 12 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, 0.03 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.

# కరీంనగర్ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, కరీంనగర్ టౌన్**



ఈరోజు కరీంనగర్‌లోని స్థానిక వెంకటరమణ గార్డెన్లో జరిగిన జిల్లా అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి రాష్ట్ర ఉప అధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఎన్నికలలో నూతన అధ్యక్షునిగా తుమ్మ చందు ప్రధాన కార్యదర్శిగా జక్కుల భూమన్న పటేల్ కోశాధికారిగా బొంగోని మధుసూదన్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి అభినందించి శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో SIPF రాష్ట్ర ప్రతినిధి పి రాజేష్ రెడ్డి, జిల్లా గౌరవ సలహాదారులు సానా అశోక్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇర్ఫాన్, వివిధ మండలాల నుండి వచ్చిన ఫోటోగ్రాఫర్లు పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్లు 250 మంది పాల్గొనడం జరిగినది.జిల్లా గౌరవ సలహాదారులుగా సానా అశోక్, గుంటి లక్ష్మణ్‌లను నియమించడం జరిగినది. నూతన కమిటీని వివిధ మండలాల ఫోటోగ్రాఫర్లు శాలువాలతో అభినందించడం జరిగినది.

# రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో ఉన్న రేషన్ దుకాణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ ఏఎంసి ఛైర్మన్ రామ నాయక్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు కాంత య్య, సంతోష్ నాయక్, లక్ష్మి రాజ్యం మదన్ నాయక్ పాల్గొన్నారు.

# బొమ్మకల్‌లో రేషన్ సన్న బియ్యం పంపిణీ

**సూర్య, కొత్తపల్లి / కరీంనగర్ రూరల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవే శపెట్టిన సన్న బియ్యం పంపిణీ కరీంన గర్ అసెంబ్లీ నియోజకవర్గం బొమ్మకల్‌లో రేషన్ షాపులో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్స వానికి కరీంనగర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంరెడ్డి రాం రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు గన్ను రాజిరెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్జీ -2 ఏరియాలో బొగ్గు ఉత్పత్తి 99 శాతం

## - జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను తెలియ జేస్తూ ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య విలేకరుల సమావేశంలో తెలియచేసారు. 2024 -25వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో 98,70,000 టన్నులకు గాను 97,77,937 టన్నులు సాధించి 99 శాతం,ఓబీ వెలికితీతలో 6,03,48,000 క్యూబిక్ మీటర్ల గాను 4,55,70,002 క్యూబిక్ మీటర్లతో 76 శాతం ఓవర్ బర్డన్ వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో ఓసీపీ-3 సిహెచ్ పి నుంచి 86,73,922 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే 2025-26వ ఆర్థిక సంవత్సరంలో వంద శాతం ఉత్పత్తి సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఇంజనీర్ నరసింహారావు, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి & ఎస్ఓటు జిఎం ఏ.రాముడు, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, వర్క్ షాప్ ఏజీఎం ఎర్రన్న, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ, సివిల్ డిజిఎం ధనుంజయ, ఫైనాన్స్ డీజీఎం వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఉద్యోగుల కృషి అభినందనీయం

**- జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ లో బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో ఉద్యోగుల కృషి అభినందనీయమని జిఎం బండి వెంకటయ్య అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో 99 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంలో కృషి చేసిన ఉద్యోగులకు అభినందనలు తెలిపి, అత్యధిక ట్రిప్పులు సాధించిన డంపర్ ఆపరేటర్లను, షవల్ ఆపరేటర్లను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే రికార్డు స్థాయిలో 1,21,365 క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డన్ మరియు 51,111 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం పట్ల ఉద్యోగులను అభినందించారు. వకీల్ పల్లి గని 97 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం లో కృషి చేసిన ఉద్యోగులను అభినందించారు. ముందుగా ఉద్యోగులకు ఉగాది, రంజాన్, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపి భూగర్భ గనుల్లో ఉత్పత్తి లక్ష్యాలు సాధించడంలో పని స్థలాలు లేకపోవడం వల్ల కొంతమేర ఉత్పత్తిలో వెనుకబడడం జరిగిందని, రాబోయే 2025-26వ వార్షిక సంవత్సరం లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, అఫిషియేటింగ్ ప్రాజెక్ట్ అధికారి %d% ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, వకీల్ పల్లి ఏజెంట్ ఏ.నెహ్రూ, డిజిఎం (పర్సనల్) %d% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, డిజిఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, వకీల్ పల్లి గని మేనేజర్ రవి కిరణ్, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఓసీపీ-3 మేనేజర్ భరత్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం వేణుగోపాల్, ఫిట్ సెక్రటరీ బొంత రాజు, నాయకులు శంకర్ నాయక్, సత్యనారాయణ రెడ్డి, ఇతర నాయకులు, ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 డివిజన్ లో బొగ్గు ఉత్పత్తి 104 శాతం

**- జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో 2024-25 వ ఆర్థిక సంవత్సరం 31 మార్చి 2025 తో ముగియగా రామగుండం-3 ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకం॰రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 62.50 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 65.11 లక్షల టన్నులు అనగా 104 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 500.90 క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను 78 శాతం అనగా 389.52 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీయడం జరిగిందన్నారు. అలాగే 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 78.11 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. మార్చి నెలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 6.08 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 9.54 లక్షల టన్నులు అనగా 157 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 40.80 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 39.40 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 97 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 7.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ మార్చి నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 5.79 లక్షల టన్నులు సాధించి 177 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.80 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 3.75 లక్షల టన్నులు అనగా 134 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు. రామగుండం-3 ఏరియాకు 2024-25 వ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన వారందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన ఆర్థిక సంవత్సరంలో కూడా సంస్థ లాభాల బాటలో పయనించాలి

**- జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



నూతన 2025-26వ ఆర్థిక సంవత్సరంలో కూడా సంస్థ లాభాల బాటలో పయనించాలని జిఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏపిఏ) లు అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం జిఎం కార్యాలయం లోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సంస్థ లాభాల బాటలో పయనించాలని, ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఇతర విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న ఎస్వోటు జిఎం రఘుపతికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని జిఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రామగుండం-3 ఏరియాలో ఎస్వోటు జిఎంగా విధులు నిర్వహిస్తూ, కార్పొరేట్ కార్యాలయం హెచ్.ఆర్.డి. విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న గుంజపడుగు రఘుపతి ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు వివిధ గనులు, విభాగాధిపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం-3 ఏరియాలో సుమారు 4 సంవత్సరాల పాటు విధేయతతో, అంకిత భావంతో ఎస్వోటు జియంగా వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్పొరేట్ హెచ్.ఆర్.డి విభాగం జనరల్ మేనేజర్ గా పదోన్నతి పొందినందుకు గాను వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జంగేటి రాజశేఖర్, అధికారులు బి.వి.సత్యనారాయణ, రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, డి.జనార్ధనరెడ్డి, బి.సుదర్శనం, ధూప్ సింగ్, నాగేశ్వరరావు, ఉదయ్ భాస్కర్, చంద్రశేఖర్, కళ్యాణ్ చక్రవర్తి, కోల శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భారత కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రణ చేయాలి.

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**




ఏపిల్ 01 1935 రోజున రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు అయి సరిగా నేటి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా రూపాయి సమస్య దాని మూలం పరిష్కారం అనే గ్రంథం ద్వారా హిల్టన్ యంగ్ కమీషన్ రాయల్ కమీషన్ సిఫార్సులను ఆధారంగా ఆనాడు రిజర్వ్ బ్యాంకు ఏర్పాటు చేయబడింది రిజర్వ్ బ్యాంక్ రూప శిల్పి రిజర్వ్ బ్యాంకు పుట్టుకకు కారణం అయిన అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రణ చేసి ఆయన ఈ దేశం ప్రజల కోసం చేసిన కృషిని నేటి యవతరంకి తెలియాల్సి అవసరం ఎంతైనా వుందని అని కేంద్రం ప్రభుత్వంని డిమాండ్ చేస్తూ కేంద్ర తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి ఈ సందర్భంగా కొరదు ఇట్టి కార్య క్రమంలో మాడిపల్లి సాగర్, సాకినల అరుణ్, వెంకటస్వామి, శేఖర్ , కిశోర్ కుమార్, చాట్ల విఘేష్, రాజ్ కుమార్, సంపత్ పాల్గొన్నారు.

## ఓసీపీ-3 ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశాల మేరకు వేసవికాలం దృష్ట్యా ఓసీపీ-3 ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఎండలు పెరుగుతున్నందున ఉద్యోగులు కాటన్ వస్త్రాలు ధరించాలని, మంచి నీరు ఎక్కువగా తాగాలని, విధులకు వచ్చేటప్పుడు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని గని మేనేజర్ భరత్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ భరత్ కుమార్, గని ఫిట్ సెక్రటరీ మోటపలుకుల మహేందర్, డివైపిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ డివైఎస్ఈ కి పదోన్నతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని జిఎం కార్యాలయంలో సివిల్ విభాగంలో పనిచేస్తున్న డివైఎస్ఈ పెద్దడ రాజేంద్ర ప్రసాద్ కు పదోన్నతి లభించింది. డివైఎస్ఈ నుంచి ఎస్ఈ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన పెద్దడ రాజేంద్ర ప్రసాద్ ను జిఎంలు నరేంద్ర సుధాకరరావు(ఆర్జీ-3), కొలిపాక నాగేశ్వరరావు(ఏపిఏ), సివిల్ డిజిఎం బి.రాజేంద్ర కుమార్ లు అభినందించారు.

## పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన డిసిపి

**సూర్య, ఎలిగేడు**



ఎలిగేడుకు నూతనంగా మంజూరైన పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు కేటాయించిన భవనాన్ని మంగళవారం పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఏసీపీ కృష్ణ పరిశీలించారు. ఎలిగేడు మండలంలో పోలిస్ స్టేషన్ లేకపోవడంతో ప్రభుత్వం గత డిసెంబర్ లో నూతనంగా పోలిస్ స్టేషన్ ఏర్పాటును మంజూరు చేసింది. దీంతో ఎలిగేడు లోని పాత తహసీల్దార్ కార్యాలయం నిర్వహించిన భవనాన్ని తాత్కాలిక పోలీస్ స్టేషన్ నిర్వహణకు కేటాయించారు. ఆ భవనాన్ని మరమ్మతులు చేసి, అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా సిద్ధం చేశారు. ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భవనాన్ని పోలిస్ అధికారులు పరిశీలించి, కొన్ని మార్పులు చేసేలా సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో సుల్తానాబాద్ సి.ఐ సుబ్బారెడ్డి, జులపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి, కానిస్టేబుల్స్ ఉన్నారు.

## జిఎం గా పదోన్నతి పొందిన రఘుపతి కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ:**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఎస్ఓటు జిఎం గా పనిచేస్తున్న గుంజపడుగు రఘుపతి పదోన్నతి పై హెచ్ఆర్డి జిఎం గా పదవి బాధ్యతలు వచ్చిన సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, జిఎం కార్యాలయం కాంట్రాక్టు సిబ్బంది శాలువాతో సన్మానించి బోకే అందించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు మోహన్, రవి, రాజన్న, నాగరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రవాణా టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు.

**సూర్య, పాలకుర్తి.**



మండలంలోని ముంజంపల్లి గ్రామంలో ఎలాంటి అనువ ుతులు లేకుండా ఇష్టారాజ్యంగా సాగుతున్న మట్టి రవాణాను గ్రామస్తులు మంగళవారం అడ్డుకున్నారు. స్థానిక గణపతి స్టోన్ క్రషర్స్ యాజమాన్యం బోల్డర్ వెలికితీతతో పాటు మట్టి రవాణాను గత కొన్ని నెలల నుండి చేస్తుంది. క్రషర్ ,క్వారీ నిర్వహణకు ఉన్న అనుమతులను అడ్డంగా పెట్టుకుని ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా మట్టి వ్యాపారం చేస్తుంది. సమీప గ్రామాల్లో ఉన్న ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక ధరలకు మట్టి అమ్మకాలు చేస్తుంది. మట్టి వెలికి తీసిన ప్రదేశాలలో పనికిరాకుండా మిగిలిపోయిన పెద్దపెద్ద రాళ్లను తీసుకొచ్చి మట్టి తవ్విన గుంతల్లో నింపుతూ ఎవరికి ఎలాంటి అనుమానాలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటుంది. నిత్యం ట్రాక్టర్లు టిప్పర్లు గ్రామంలో మట్టిలోడ్లతో వెళుతుండడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రామస్తులు మంగళవారం మట్టి టిప్పర్లను అడ్డుకొని ఎక్కడికక్కడ నిలిపివేశారు.

## మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు

**- స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి. సోనిను నియమించిన జిల్లా కలెక్టర్**

**సూర్య, మంథని**



మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని, స్త్రీ వైద్య నిపుణురాలు ని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేశామన్నారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించు కోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.